


# విశ్వం వాయిస్


అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 344 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 31 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-



## శాశ్వత మిత్రులు.. శత్రువులు ఉండరు

- ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి
- "ప్రపంచం వేగంగా మారుతోంది
- అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి
- మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉంది
- మోదీ చైనా పర్యటన వేళ రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు

## సగటు మనిషి కోపం నుంచి

# పుట్టిందే జనసేన



- సినిమా నటుల్లోనూ రగిలే అగ్నిగుండాలు ఉంటాయి: డిప్యూటీ సీఎం పవన్
- సినిమాల కంటే జనసేన పార్టీపైనే ఎక్కువ దృష్టిపెట్టా
- మన మహిళలు పేరంటాలకూ వెళ్లాలి.. పోరాటాలూ చేయాలి
- ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకుని నిలబడ్డాం కాబట్టే ప్రజలకు మేలు చేస్తున్నాం
- ప్రజలు బాగుండాలని కోరుకుంటాం..
- ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో వచ్చామో ఇప్పటికే అలాగే ఉన్నాం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

సగటు మనిషి కోపం నుంచి పుట్టిందే జనసేన అని ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖలో నిర్వహించిన 'సేనతో సేనాని' సభలో ఆయన మాట్లాడారు. ఈ 11 ఏళ్ల ప్రయాణంలో కుటుంబం, సినిమాల కంటే జనసేన పార్టీపైనే ఎక్కువ దృష్టిపెట్టానని తెలిపారు. అందుకే వందశాతం స్ట్రైక్ రేట్‌తో దేశంలోనే చరిత్ర సృష్టించామన్నారు. తగిలిన ఎదురు దెబ్బలు మరింత రాటుదేల్చాయి.. ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకుని నిలబడ్డాం కాబట్టే ప్రజలకు మేలు చేస్తున్నామని తెలిపారు. వీరమహిళల సేవలను ఎప్పటికీ మరచిపోలేమన్నారు. ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో వచ్చామో ఇప్పటికే అలాగే ఉన్నామని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి సభకు వచ్చిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. "కులం, కుటుంబం, రాష్ట్రం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు మనది. ఉద్దానం కిడ్నీ బాధితుల - మిగతా3లో



## క్రెడిట్ కొట్టేయగల సమర్థుడు చంద్రబాబు

- కుప్పానికి, రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచన చంద్రబాబుకి ఏనాడూ రాలేదు
- ఆయన ఆడే నాటకాలు, మోసాలు జనాలకు బాగా తెలుసు
- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు
- పోలవరం పనులు సరైన, సక్రమమైన పద్ధతుల్లో జరగడం లేదు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

కుప్పానికి, రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచన చంద్రబాబుకి ఏనాడూ రాలేదని.. ఆయన ఆడే నాటకాలు, మోసాలు జనాలకు బాగా తెలుసుని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్రకార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సొమ్మొకడిది.. సోకొకడిది అన్నట్లు ఉంది చంద్రబాబు వ్యవహారం. పని చేసేది ఒకరు.. క్రెడిట్ పొందేది మరొకరు. క్రెడిట్‌ను దొంగిలించగలిగిన సమర్థుడు చంద్రబాబు ఆరితేరారు. కుప్పానికి మొన్న నీళ్లు ఇచ్చానని చంద్రబాబు చెబుతున్నారు. కానీ, 1989 - మిగతా3లో



## ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు

- అమెరికా యూదు కమిటీ
- రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు
- భారత్, అమెరికా మధ్య బంధాన్ని మళ్లీ బలోపేతం చేయాలని
- రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడం వల్ల పుతిన్‌కు ఇండియా నిధులు ఇచ్చినట్లు అవుతోంది

## సింహాచలం, అన్నవరంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం

- కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం
- "విశాఖపట్నంలో పెద్ద హొటల్స్ వస్తున్నాయి.. ఇక్కడి పర్యాటక ప్రాంతాలను అప్‌గ్రేడ్ చేస్తాం
- ఇప్పటికే విశాఖలో డబుల్ డెక్కర్ బస్ సేవలు మొదలు పెట్టాం




## మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్

మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది

ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే.

రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది.



## జపాన్‌తో భారత్ భారీ ఒప్పందాలు

- రాబోయే పదేళ్లలో భారత్‌లోకి ఏఖజ 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి
- ఈ పర్యటన భారత్-జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం





## సభలో అంతరాయాలతో ఎంపీలకే నష్టం.. ప్రభుత్వానికి కాదు

- పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు
- చర్చల్లో పాల్గొనాలని తమ నాయకులపై ఆ పార్టీల ఎంపీలు ఒత్తిడి తేవాలి
- అంతరాయాలకు పాల్పడితే చివరకు అది పార్లమెంటు సభ్యులకే నష్టం కలిగిస్తుంది
- అంతరాయం కలిగించాలంటూ నేతలు ఇచ్చే ఆదేశాలను అడ్డుకోవాలి




## సెప్టెంబరు 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు
- దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు
- ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారు

## రాయలసీమను రాళ్ల సీమ కానివ్వను..

# రతనాల సీమ చేస్తా

- ప్రపంచంలో ఉన్న టెక్నాలజీనంతా కుప్పంకు తెస్తా
- సీమకు నీళ్లు తెచ్చేందుకు సంకల్పం తీసుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్
- కుప్పం నుంచి ఏడు సార్లు గెలిపించిన ప్రజలను మరచిపోను
- అబద్దాల చెప్పడంలో వైసీపీ దిట్ట
- పరమసముద్రంలో బహిరంగ సభలో కుప్పం ప్రజలను ఉద్దేశించి ప్రసగించిన సీఎం చంద్రబాబు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాయలసీమను రాళ్ల సీమ కానివ్వనని.. రతనాల సీమ చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. కృష్ణా జలాలను 738 కిలో మీటర్ల మేర కాలువలద్వారా కుప్పం పరమసముద్రానికి తెచ్చారు. ఈ సందర్భంగా శనివారం అక్కడ జలహారతి ఇచ్చే కార్యక్రమంలో సీఎం పాల్గొని రైతులతో ముట్టడించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీల నిర్మాణంతో గోదావరి, కష్ణా, గుంటూరు జిల్లాల పరిస్థితి మారింది. అందుకే శతాబ్దాలు గడిచినా... కాటన్ దొరను గోదావరి ప్రజలు ఇంకా మరువలేదు. అలాగే రాయలసీమకు నీళ్లు తెచ్చేందుకు సంకల్పం తీసుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్. పశువులను కాపాడుకోవడానికి రైళ్లల్లో నీళ్లు తెప్పించాల్సిన దారుణమైన కరవు రాయలసీమలో ఉండేది.. అప్పుడే చాలా బాధపడ్డాను.. ఈ పరిస్థితి మార్చాలనుకున్నా. అందుకే 1999లో హంద్రీ%-%నీవాకు శంకుస్థాపన చేశాను. శ్రీశైలం మల్లన్న దగ్గరున్న జలాలను కుప్పం మల్లన్న వద్దకు చేర్చాం. 2014%-%19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. 2019%-%24 మధ్య కాలంలో సీమ ప్రాజెక్టుల కోసం రూ. 2000 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. సెట్టింగులు వేశారు.. - మిగతా3లో

# సగటు మనిషి కోపం నుంచి పుట్టిందే జనసేన

-మొదటిపేజీ తరువాయి

సమస్యలు పరిష్కరించాం. ఏజెన్సీలో డోలీ మోతలు చూసి నా హృదయం ద్రవించింది. ప్రజల కష్టాలు పరిష్కరించినప్పుడు నా నిర్ణయం సరైందే అనిపించింది. పదేళ్లపాటు నన్ను నేను పరీక్షించుకుని పార్టీ పెట్టా. చిన్న సమస్యలు వచ్చాయని అనేకమంది పారిపోయారు. ఐడియాలజీ ఉన్నవారే ఇప్పటికీ నాతో నడుస్తున్నారు. ఏ భావన, ఆలోచన లేకుండానే పార్టీలు పెట్టేస్తామా? నిస్వార్థంగా పనిచేస్తున్నాం.. మంచి ఫలితాలే వస్తున్నాయి. 2019-24 మధ్య మనల్ని అనేక రకాల బాధలు పెట్టారు. అయినా ప్రధాని, హోంమంత్రిని సాయం అడగలేదు. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీ మూసుకోవడం మంచిదనుకున్నా.

మన మహిళలు పేరంటాలకూ వెళ్లాలి.. పోరాటాలూ చేయాలి. ప్రజలు బాగుండాలని కోరుకుంటాం.. ఎంతవరకైనా వెళ్తాం. జనసేన భవిష్యత్తును ప్రజలు చూశారు. సినిమా నటుల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయి. కమ్యూనిస్టు, సోషలిస్టు అనే చైనా, రష్యా రాజకీయాల్లో అనేక మార్పులు వచ్చాయి. ఇస్లామిక్ సిద్ధాంతాలు పాటించే అరబ్ దేశాల్లోని మహిళలకు డ్రైవింగ్ హక్కులు కూడా వచ్చాయి. మనుషులు, సిద్ధాంతాలకు కాలగమనంలో మార్పులు తథ్యం. నేను విప్లవ పంథాలోకి వెళ్లలేదు.. తుపాకులు పట్టుకోలేదు. ప్రజాస్వామ్య సమాజాల్లో హింసావాదంతో ఏమీ సాధించలేం. దసరా తర్వాత త్రిశూల్ కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. ప్రతి క్రియాశీల సభ్యుడు.. పార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానం అయ్యేలా కమిటీ వేస్తాం. రాజకీయాలంటే.. వ్యాపారం, డబ్బు సంపాదించడం కాదు" అని పవన్ కల్యాణ్ అన్నారు.

**సగటు మనిషి కోపం నుంచే జనసేన పుట్టింది**

'కులం, కుటుంబం, రాష్ట్రం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు మనది. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలు పరిష్కరించాం. ఏజెన్సీలో డోలీ మోతలు చూసి నా హృదయం ద్రవించింది. ప్రజల కష్టాలు పరిష్కరించినప్పుడు నా నిర్ణయం సరైందే అనిపించింది. 2019-24 మధ్య మనల్ని అనేక రకాల బాధలు పెట్టారు. అయినా ప్రధాని, హోంమంత్రిని సాయం అడగలేదు. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీ మూసుకోవడం మంచిదనుకున్నా.' అని పవన్ కళ్యాణ్ తన సేనని ఉద్దేశించి మాట్లాడారు.




'సేనతో సేనాని' పేరిట జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశాల్లో భాగంగా నేడు విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు ప్రాంగణం(ఇందిరా ప్రియదర్శిని స్టేడియం) లో జరుగుతున్న బహిరంగ సభలో పవన్ పార్టీ జనసైనికుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. నాయకుడు అనేవాడు కిందనుంచే రావాలని పవన్ ఈ సందర్భంగా అన్నారు. నిస్వార్థంగా పనిచేస్తున్నాం, మంచి ఫలితాలే వస్తున్నాయని పవన్ తెలిపారు. 'నోవాటెల్ హోటల్ లో అక్రమ అరెస్టులు చేశారు. కేంద్రానికి ఒక్క ఫోన్ కూడా చేయలేదు. సహాయం అడిగితే.. నేను పార్టీ మూసుకొని వెళ్లాల్సిందే. నేను, వీర సైనికులు ఏదురొడ్డి నిలబడ్డాం. జనసేన బలోపేతానికి రానున్న రోజుల్లో మెంబర్‌షిప్ , లీడర్ షిప్‌తో ముందుకు వెళ్తాం. నాయకులు కింద నుంచి రావాలి. త్రిశూల్ ప్రోగ్రాం దసరా తర్వాత ప్రారంభిస్తాం.'అని పవన్ చెప్పారు.

**ఈ కూటమి చాలా కాలం ఉండాలి..**

2030 నాటికి అనేకమంది బలమైన నాయకులను తయారు చేస్తాని పవన్ కల్యాణ్ తెలిపారు. "క్షేత్ర స్థాయిలో ఉండే వీర మహిళలకు 33శాతం పదవులు ఇస్తాం. క్రమశిక్షణ, అంకితభావం, స్థిరత్వం.. ఇవే మిమ్మల్ని ముందుకు తీసుకెళతాయి. పార్టీ క్రియాశీల సభ్యులకు ప్రమాదబీమా కల్పిస్తున్నాం. కార్యకర్తలకు భద్రత, సంక్షేమం, గౌరవం దిశగా ఆలోచన చేస్తున్నాం. సభ్యత్వం తీసుకున్నాక అనేక విభాగాల్లో ఎదిగేలా ప్రోత్సహిస్తాం. మీరు నిలబడడానికి సిద్ధంగా ఉంటే నడిపించడానికి సిద్ధంగా ఉన్నా. జనసైనికులు దశాబ్దకాలం నాకు ఇవ్వండి నాయకులుగా మారుస్తా. రాష్ట్రానికి 15 ఏళ్ల పాటు బలమైన రాజకీయ స్థిరత్వం కావాలి. ఈ కూటమి చాలా కాలం ఉండాలి. చిన్నపాటి సమస్యలు ఉంటే మాట్లాడుకుని సరిద్దుకుందాం. మనం బలహీనపడితే మళ్లీ అరాచకపాలన వస్తుంది" అని పవన్ అన్నారు.

## రాయలసీమను రాళ్ల సీమ కానివ్వను.. రతనాల సీమ చేస్తా

-మొదటిపేజీ తరువాయి

గేట్లు తెచ్చారు.. నీళ్లు కూడా బయట నుంచే తెచ్చి.. విడుదల చేసినట్టు మభ్య పెట్టారు. విమానం ఎక్కేలోగానే నాడు విడుదల చేసిన నీరు ఆవిరైపోయింది. అబద్ధాల చెప్పడంలో వైసీపీ దిట్ట. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం ఎన్డీఏ వల్లే సాధ్యం. ఇప్పుడు కుప్పానికి నీళ్లు రాగానే జీర్ణించుకోలేకపోతున్నారు. బయట నుంచి నీళ్లు తెచ్చి మభ్యపెట్టడం వైసీపీకి అలవాటు. చెరువులను నీళ్లతో నింపడం మాకు అలవాటు. కుప్పం నుంచి నన్ను 8 సార్లు గెలిపించారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి టీడీపీనే కుప్పం ప్రజలు గెలిపించారు.. మీ రుణం తీర్చుకుంటాను. కుప్పంలో నూటికి 80 శాతం ఓట్లు తెలుగుదేశానివే. ప్రశాంతంగా ఉండే కుప్పంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించారు. కుప్పంలో రప్పా రప్పా రాజకీయం చేయాలనున్నారు. కానీ పులివెందుల, ఒంటిమిట్టలో రప్పారప్పా రాజకీయం అంటే ఏమిటో అక్కడి ప్రజలు చూపించారు. కుప్పంలోని అన్ని చెరువులను నింపుతున్నాం. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పరమసముద్రం చెరువు నిజమైన సముద్రంలా కన్పిస్తోంది. హంద్రీ%-%నీవా ద్వారా 6 లక్షల ఎకరాలకు నీరందించగలం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## క్రెడిట్ కొట్టేయగల సమర్థుడు చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

నుంచి ఆయనే అక్కడ పోటీ చేస్తున్నారు. కుప్పానికి 2024 ఫిబ్రవరి 26న జగన్ నీళ్లు ఇచ్చారు. కానీ, చంద్రబాబు లైనింగ్ పేరిట సీఎం రమేష్ కంపెనీకి అప్పనంగా డబ్బులు ఇచ్చారు.. ప్రపంచంలోనే పోలవరం చాలా క్లిష్టమైన ప్రాజెక్టు. అలాంటి ప్రాజెక్టును చంద్రబాబు తన హయాంలో గాలికి వదిలేశారు. రెండు కాపర్‌డ్యామ్‌లను 2018లో ప్రారంభించారు. వాటి జీవిత కాలం మూడేళ్లు మాత్రమే. డయాఫ్రం వాల్ కొట్టుకుపోవడానికి చంద్రబాబే కారకుడు. ఆయన చేసిన పనికి అంతర్జాతీయ నిపుణులే తలలు పట్టుకున్నారు. పోలవరం నాశనం చేసింది ముమ్మాటికీ చంద్రబాబే.

పోలవరం ప్రాజెక్టుపై చంద్రబాబు, రామానాయుడు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు చంద్రబాబు, రామానాయుడు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆయన రామా నాయుడా? డ్రామా నాయుడా?. సరైన, సక్రమ పద్ధతుల్లో పోలవరం నిర్మాణం జరగడం లేదు. డయాఫ్రం వాల్ 1.5 మీటర్ల వెడల్పు ఉండాలి. రాక్ తగిలే వరకు డయాఫ్రం వాల్ వేయాలి. కానీ, చంద్రబాబు నాయకత్వంలో 0.9 మీటర్లు మాత్రమే వేస్తున్నారు. కమీషన్ల కోసం చంద్రబాబు కక్కుర్తి పడుతున్నారు. పోలవరం ప్రాజెక్టుపై అనుమానాలకు ప్రధాన కారకుడు చంద్రబాబు. ఆయన అంతర్జాతీయ నిపుణుల సలహాలు కూడా వినడం లేదు. పోలవరం ప్రాజెక్టుపై మేం చర్చకు సిద్ధం.. ఇది సవాల్ కాదు చర్చకు రావాలని చంద్రబాబును రిక్వెస్ట్ చేస్తున్నా" అని అంబటి అన్నారు.

## సెప్టెంబరు 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు



**నర్సీపట్నం:** తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు.

## సింహాచలం, అన్నవరంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం

**విశాఖపట్నం:** వైకాపా ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం పడకేసిందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని, దానికి పారిశ్రామిక హోదా కూడా ఇచ్చామన్నారు. విజయవాడలో పీపీపీ విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. విశాఖ నగరంలోని అప్పుఘర్‌లో అభివృద్ధి చేసిన హరిత హోటల్స్‌ని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. "విశాఖపట్నంలో పెద్ద హోటల్స్ వస్తున్నాయి. ఇక్కడి పర్యాటక ప్రాంతాలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఇప్పటికే విశాఖలో డబుల్ డెక్కర్ బస్ సేవలు మొదలు పెట్టాం. కడపలో గండికోటని అభివృద్ధి చేస్తాం. సింహాచలం, అన్నవరంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం. వైకాపా హయాంలో రుషికొండలో హరిత రిసార్టులు కూలగొట్టి రూ.400 కోట్లతో ప్యాలెస్‌లు కట్టారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని దుర్గేశ్ విమర్శించారు. విశాఖ సముద్రంలో ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణం ఓ అనాలోచిత నిర్ణయమని ఎంపీ శ్రీభరత్ అన్నారు. వైకాపా హయాంలో పెద్దఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. విశాఖలో 'యాత్రి నివాస్' ద్వారా పర్యాటకులకు మేలు జరుగుతుందన్నారు. రూ.13.5 కోట్లతో హరిత హోటల్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

## ఆర్థిక ఇబ్బందులు తప్పవా...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించాల్సిన నిధులు ఇప్పటికే తెచ్చేసుకున్నారు. తొలి ఏడాదిలోనే అవసరమైన నిధులకు సమీకరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించింది. అయితే రానున్న కాలంలో చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లినా అనుకున్న స్థాయిలో నిధులు వచ్చే అవకాశాలు లేవన్నది ఉన్నతాధికారుల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఫోకస్ అంతా బీహార్ పైనే ఉంది. బీహార్ లోనూ, వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడుపైన ఎక్కువ దృష్టి పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పట్లో ఎన్నికలు లేకపోవడంతో పాటు ఇప్పటికే చంద్రబాబు అడిగినంత మేరకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు బీజేపీకి చంద్రబాబు ప్రయారిటీ కాదన్నది రాజకీయంగా వాస్తవం. చంద్రబాబు నాయుడు కూటమిలోనే ఉన్నందున ఆయన వల్ల రాజకీయంగా ఇబ్బందులు తలెత్తవని కూడా బీజేపీ నేతలు భావిస్తున్నారు. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ లోని 34 విభాగాల్లో ప్రయివేటీకరణకు సిద్ధమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో పాటు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల విడుదలలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇక పెద్దగా ఆసక్తి చూపదని చెబుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని భావించి సంక్షేమ పథకాలను గ్రౌండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు చేశారు. ఎఫ్ఆర్ఎంబీ పరిమితికి మించి అప్పులు చేశారన్న ఆరోపణలు కూడా విపక్ష వైసీపీ నేతలు చేస్తున్నారు. అదే సమయంలో ఇక ప్రతి నెలా సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఆంధ్రప్రదేశ్ లో ఆదాయం కంటే హామీలకు అవసరమైన నిధుల అవసరం ఎక్కువ కావడంతో ఇక రానున్న కాలంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు తప్పవన్న కామెంట్స్ అధికారిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సమావేశమయినప్పటికీ ఆశించిన స్పందన లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడుకు రానున్న కాలం ఖజానాను నింపడం, వెల్ఫేర్ స్కీమ్స్ ను కొనసాగించడం కత్తిమీద సాము వంటిదేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# చెన్నై, హైదరాబాద్.., బెంగళూరు ఇక 2 అవర్స్... అమరావతి నుంచి కొత్త లైన్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, హైదరాబాద్ మధ్య బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ కారిడార్ అమరావతిని చేరుకుంటూ, సీఆర్డీయే మీదుగా వెళ్తుంది. ఇదే విధంగా, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళ్లే హైదరాబాద్- బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండు రైలు మార్గాల నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది.మెట్రో నగరాల మధ్య బుల్లెట్ రైళ్లు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లను నిర్మిస్తున్నది. ఈ ప్రాజెక్టులో భాగంగా, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్తాయి. ఈ రెండు కారిడార్లు ప్రారంభంలో హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కిలోమీటర్ల వరకూ ఒకే మార్గంలో వెళ్తాయి. అనంతరం, చెన్నై, బెంగళూరు వైపుగా విడిపోయే వేర్వేరు మార్గాలుగా సాగుతాయి.హైదరాబాద్- చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 839.5 కి.మీ, 749.5 కి.మీ, 744.57 కి.మీలతో 3 ప్రతిపాదిత మార్గాలను పరిశీలించారు. వీటిలో అతి తక్కువ దూరమైన 744.5 కి.మీ. మార్గాన్ని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఖరారు చేశారు. ఈ కారిడార్‌లో తెలంగాణలో 6, ఆంధ్రప్రదేశ్‌లో 8, తమిళనాడులో 1 స్టేషన్ నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, నాయుడుపేట, తడ ఉన్నాయి.ఈ మార్గం హైదరాబాద్‌లో ప్రారంభమై అటు నుంచి శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం/కోదాడ మీదుగా అఖీఅం ప్రాంతానికి చేరుకుని, అక్కడి నుంచి గుంటూరు వైపు సాగుతుంది. గుంటూరు తర్వాత చీరాల వైపు వెళ్తూ, విజయవాడ - చెన్నై రైల్వే లైన్‌కు సమాంతరంగా చెన్నై వరకు వెళ్లేలా కారిడార్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో అత్యధికంగా ఏపీలో 448.11 కి.మీ, తరువాత తెలంగాణలో 236.48 కి.మీ, తమిళనాడులో 59.98 కి.మీ మేర రైలు మార్గం ఉండనుంది.ఈ కారిడార్‌ను తిరుపతి మీదుగా మళ్లిస్తే ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ప్రాథమికంగా చర్చ జరిగింది. గూడూరు



నుంచి తిరుపతి మీదుగా మారిస్తే, కారిడార్ పొడవు అదనంగా 53.5 కి.మీ దూరం పెరుగుతుంది. ఈ మార్పుతో నాయుడుపేట, తడ స్టేషన్లు మార్గంలో ఉండకపోవచ్చు. మొత్తం హైస్పీడ్ ట్రాక్ నిర్మాణంలో డబుల్ ట్రాక్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,419.4 కి.మీ వరకు ట్రాక్ నిర్మించాల్సి ఉంటుంది.హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించి మూడు ప్రతిపాదిత మార్గాలు 621.8 కి.మీ, 576.6 కి.మీ, 558.2 కి.మీలను పరిశీలించారు. వీటిలో 576.6 కి.మీ మార్గం అత్యుత్తమంగా భావించి ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఆమోదం లభించింది. ఈ మార్గం ప్రస్తుత హైదరాబాద్- బెంగళూరు హైవేకి చాలావరకు సమాంతరంగా ఉంటుంది. ఈ కారిడార్‌లో తెలంగాణలో 4, ఆంధ్రప్రదేశ్‌లో 6, కర్ణాటకలో 3 స్టేషన్లు నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, దుద్దేబండ, హిందూపురం ఉన్నాయి. ఈ మార్గంలో తెలంగాణలో 218.5 కి.మీ, ఏపీలో 263.3 కి.మీ, కర్ణాటకలో 94.80 కి.మీ మేర రైలు మార్గం ఉంటుంది. డబుల్ లైన్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,363 కి.మీ మేర ట్రాక్ నిర్మించనున్నట్లు ఎలైన్‌మెంట్‌లో పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుకొండ సమీపంలో ఉన్న కియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల నేపథ్యంలో దుద్దేబండ వద్ద ప్రత్యేకంగా స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది.

హైదరాబాద్- అమరావతి- చెన్నై హై స్పీడ్ రైలు కారిడార్, హైదరాబాద్- బెంగళూరు మధ్య బుల్లెట్ రైళ్ల కారిడార్లు పూర్తవడంతో పాటు బెంగళూరు- చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు కనుక అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి అమరావతికి.. అమరావతి నుంచి చెన్నై, బెంగళూరు నగరాల మధ్య బుల్లెట్ రైళ్ల చతుర్భుజి ఏర్పాటు అవుతుంది. తద్వారా ఈ నగరాల మధ్య ప్రయాణం గంట నుంచి రెండు గంటల్లోనే పూర్తవుతుంది.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్

**విశాఖపట్టణం :** ప్రముఖ దిగ్గజ సంస్థ గూగుల్ ఇప్పుడు వైజాగ్‌లోనూ అడుగుపెట్టనుంది. సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. అంతేనా.. ఆసియా ఖండంలోనే ఇది అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్ కానుంది. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ఏర్పాటు చేసే అతిపెద్ద కేంద్రానికి సైతం విశాఖ వేదిక కానుంది. ఈ మేరకు గూగుల్‌కు చెందిన ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో వెల్లడించింది. గూగుల్ ప్రతిపాదన గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి డిజిటల్ హబ్‌గా దేశానికి గుర్తింపు వస్తుందని జాతీయ పెట్టుబడుల ప్రోత్సాహక, సమన్వయ సంస్థ ఇన్వెస్ట్ ఇండియా తన ప్రకటనలో పేర్కొంది. ఇన్వెస్ట్ ఇండియా ప్రకటనలో ఇప్పుడు యావత్ ప్రపంచం ఫోకస్ ఏపీపై నిలిచింది. గూగుల్ క్లౌడ్, సెర్చ్, యూట్యూబ్, ఏఐ వర్క్‌ల పర్యావరణ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ఈ డేటా సెంటర్ ఉపయోగపడనుంది. అంతేకాకుండా పరిశ్రమలు, స్టార్టప్‌లు, ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఏఐ సేవలను అందుబాటులోకి తీసుకురానుంది.విశాఖలో త్వరలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్.. దేశానికి చెందిన మొత్తం డేటా నిల్వ చేయనుంది. దీనివల్ల ఉగ్రమూక చేతిలోకి విలువైన డేటా చేరే అవకాశం తప్పుతుంది. అంతర్జాతీయ బ్యాండ్‌విడ్త్‌ను పెంచేందుకు 3 సబ్ మెరైన్ కేబుల్స్‌కు సరిపడా ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డేటా సెంటర్‌ను అనుసంధానిస్తుంది. ముంబయిలో గూగుల్‌కు చెందిన పియరింగ్, క్యాచీ సర్వర్లు ఉన్నాయి. అక్కడి నుంచి సముద్ర మార్గంలో కేబుల్ తీసుకోవడం సులువు అవుతుంది. డార్క్ ఫైబర్ ద్వారా తక్కువ ఖర్చుతో తీసుకోవాలని ప్రణాళికలు వేస్తున్నారు. డేటా సెంటర్ కూలింగ్ కోసం పెద్దఎత్తున నీరు అవసరం అవుతుంది. అందుకే డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్ విశాఖ సముద్ర తీరాన్ని ఎంపిక చేసుకుంది.పైగా ఐటీ రంగంలో రూ.2 కోట్ల పెట్టుబడి పెడితే ఒకరికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఆ లెక్కన గూగుల్ సంస్థ పెట్టే సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడుల ఆధారంగా రాష్ట్రంలోని సుమారు 25 వేల మంది నిరుద్యోగులకు దశలవారీగా ప్రత్యక్ష ఉపాధి అవకాశం లభించనుంది. ఇక పరోక్షంగా మరో 50 వేల మందికి ఉపాధి లభించనుంది. అంతేకాకుండా డేటా సెంటర్ కోసం పునరుత్పాదక విద్యుత్‌ను వినియోగించాలని గూగుల్ నిర్ణయించింది. ఆ విద్యుత్ ప్రాజెక్టుల కోసం సుమారు రూ.20 వేల కోట్లు గూగుల్ ఖర్చు చేయనుంది. సముద్ర తీరం వెంట చిన్న హైడ్రో ప్రాజెక్టులు ఏర్పాటు చేసి, వాటి ద్వారా వచ్చే విద్యుత్‌ను గూగుల్ వినియోగించుకోనుంది.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
ఆదివారం 31 ఆగస్టు 2025

www.viswamvoice.com



# మహిళల భద్రత అంశాలను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

**లైంగిక వేధింపుల నిరోధక చట్టాల గూర్చి అవగాహన కలిగి వుండాలి**
**వేధింపులకు గురైనప్పుడు 112,181 కాల్ సెంటర్లకు తెలియజేయాలి.**
**ప్రతి ఒక్కరూ శక్తి యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోవాలి.**
**మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళల భద్రతకు సంబంధించిన అంశాలను, చట్టాల సమాచారాన్ని పాఠ్య ప్రణాళికలో చేర్చాలని, ప్రతివారం విద్యార్థినిలకు వీటిపై తరగతులు నిర్వహించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ సహకారంతో రాజమహేంద్రవరంలోని ఐఎంఏ భవనం (ఫంక్షన్ హాల్) లో శనివారం జరిగిన మహిళల సంక్షేమం, భద్రత, హక్కులపై జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళల భద్రత, సంక్షేమంపై రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాయలసీమ, కాకినాడ జిల్లాల అనంతరం తూర్పుగోదావరి జిల్లాలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థినులు, మహిళలు అనేక రకాల వేధింపులు ఎదుర్కొంటున్నారని, ధైర్యంగా ముందుకు వచ్చి వాటిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్ తో పాటు, 112, 181 కాల్ సెంటర్లు ఉన్నాయని తెలియజేశారు. ఎలాంటి సమస్యనైనా 181 నంబర్ కు కాల్ చేసి చెప్పవచ్చని, "వన్ స్టాప్ సెంటర్స్" ద్వారా మహిళలకు వసతి (షెల్టర్) కల్పించడంతో పాటు కౌన్సిలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఫోన్లను దుర్వినియోగం చేయడం వల్ల మన సమస్యలకు మనమే కారణమవుతున్నా మని, ఫోన్ వినియోగ విషయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు, ఆన్లైన్ స్నేహాల వల్ల ప్రేమలు, పెళ్లిళ్లు పెరిగాయని, వీటివల్ల మహిళలు బాధితులుగా మారుతున్నారని చెప్పారు. మార్ఫింగ్ ఫోటోలు పంపి వేధింపులకు పాల్పడు తున్నారని వీటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఆత్మహత్య వంటి ఆలోచన చేయవద్దని సూచించారు. చిన్నారులపై లైంగిక వేధింపుల నివారణకు ఉద్దేశించిన పోక్సో చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. వీటి ప్రకారం పదిమంది మహిళా ఉద్యోగులు గల ప్రతి సంస్థ అంతర్గత ఫిర్యాదు కమిటీలను (ఐసీసీ) ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు వివాహానికి పూర్వమే కౌన్సిలింగ్ నిర్వహించే సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. మహిళా కమిషన్ కొన్ని కేసులను సుమోటోగా తీసుకుంటోందని, వ్యభిచారానికి అంగీకరించ లేదని భార్యను హత్య చేసిన కేసును మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కమిషన్ సభ్యురాలు కె.జయశ్రీ రెడ్డి మాట్లాడుతూ... ఎలాంటి లింకును క్లిక్ చేయకున్నా ఫోన్ కు మార్ఫింగ్ ఫోటోలు రావడం వంటి కేసులు వెలుగుచూస్తున్నాయని, ఇటీవల తన మార్ఫింగ్ ఫోటోలను చూసి ఒక బాలుడు ఆందోళన గురై ఆత్మహత్యాయత్నం చేశారని చెప్పారు. అబ్బాయిలే ఇంత ఆందోళన చెందుతుంటే ఇక అమ్మాయిల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అయితే అధైర్య పడరాదని, ఆత్మహత్య వంటి ఆలోచన చేయకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సమస్యలకు భయపడవద్దని, అలాగే సమస్యలను దాచిపెట్ట వద్దని, ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. అదనపు ఎస్పీ ఎన్.బి.ఎమ్. మురళీకృష్ణ మాట్లాడుతూ... జిల్లాలో ఏడు శక్తి టీమ్ లు పనిచేస్తున్నాయని, కళాశాల సమయాల్లో మఫ్టీలో విధులు నిర్వహిస్తూ ఆకతాయిల వేధింపులను అరికడు తున్నామని చెప్పారు. సైబర్ నేరాల నివారణ కోసం 1930 కాల్ సెంటర్ ను, గంజాయి, మాదకద్రవ్యాల సమస్యల పరిష్కారానికి 1972 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. మిస్సింగ్ కేసులను నాలుగు నుంచి ఎనిమిది గంటల్లోనే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్ మాట్లాడుతూ... ఏ సమస్య ఉన్నా 112 నెంబర్ కు ఫోన్ చేసి చెప్పవచ్చని, పోలీసులు ఏమంటారో అని భయపడవద్దని విద్యార్థినులకు సూచించారు. ఫోన్ చేసినప్పుడు తమ వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని సమస్య చెబితే పరిష్కరిస్తామని చెప్పారు. సైబర్ క్రైమ్ ఎస్సై అయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ... ఏపీకే ఫైల్స్ ను ఫోన్లో ఇన్ స్టాల్ చేయవద్దని, అలా చేస్తే మన ఫోన్ ఇతరుల నియంత్రణ లోకి వెళ్లి, మన సమాచారం, నగదు దోపిడీకి గురవు తాయని చెప్పారు. సోషల్ మీడియాలో మన మార్ఫింగ్ ఫోటోలను తొలగించడానికి %ూబూాచీజ××% సంస్థను సంప్రదించవచ్చని చెప్పారు. సైబర్ నేరాలను %ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా, 1930 కాల్ సెంటర్ ద్వారా అరికట్టవచ్చని చెప్పారు. అధిక సైబర్ నేరాలు వాట్సాప్ ద్వారానే జరుగుతున్నాయని కనుక వేధింపులు, నగదు డిమాండ్ చేయడం వంటికి జరిగినప్పుడు వెంటనే ఫోన్ నుంచి వాట్సాప్ ను తొలగించాలని చెప్పారు. %వఎశీతీవఎశీఝశ్రీ% ద్వారా మన డేటాను ఫేక్ లోన్ యాప్స్ కు పంపే వాటిని తొలగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్ బిఎం.మురళి కృష్ణ, జిల్లా మహిళ,శిశు సంక్షేమ అధికారి టి.శ్రీదేవి, సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్, సీఐ మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.







# అదుపుతప్పినా.. ఆదమరిచినా అంతేనా?

## సమయానికి చేరేందుకు ప్రాణాలకు తెగిస్తున్న విద్యార్థులు

## ఆర్టీసీ ప్రయాణం సుఖవంతం , సురక్షితమేనా..?

## చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కంటే ముందస్తు చర్యలు మేలు

## విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన...




**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అవకాశం కల్పించడం మహిళల పాలిట వరంగా కనబడుతున్నా, విద్యార్థులకు మాత్రం భారమైన శాపంగా మారింది. ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, సుఖవంతం అనే పదానికి పూర్తి విరుద్ధంగా ఒక వైపు బస్సుల కొరత, మరొక వైపు అధికారుల నిర్లక్ష్యంతో ప్రతీ ప్రాంతం లోనూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని చేపట్టిన పాలకులు, అధికారులు అందుకు తగినట్లుగా అదనపు బస్సులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ యువతను ప్రమాదపు అంచున నిలబెడుతున్నారు. దీంతో పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లడానికి బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన రాయవరం నుండి డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుల నిమిత్తం విద్యార్థులు, రామచంద్రపురం పట్టణానికి అనునిత్యం అధిక సంఖ్యలో ప్రయాణం చేస్తున్నారు. రామచంద్రపురం నుండి అనపర్తి కి ఎదురెదురుగా ప్రయాణించే బస్సుల సంఖ్య తక్కువగా ఉండడంతో, కళాశాలలకు, తరగతులు ప్రారంభమయ్యే సమయానికి చేరుకోవడానికి విద్యార్థులు, ప్రాణాలకు తెగించి సాహసాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడానికి, రావటానికి ఉన్న బస్సులో అధిక రద్దీ ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, ప్రమాదపుటంచున బస్సులో ఫుట్ బోర్డుపై వ్రేలాడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. ఆ సమయంలో ఆర్టీసీ అధికారులు మరొక బస్సును నడిపితే విద్యార్థుల ఇబ్బందులు తొలగించవచ్చునని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోక పోవటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైగా బస్సులో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ సిబ్బంది కూడా విద్యార్థులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ప్రయాణికులు చెబుతున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిన ప్రభుత్వం బస్సు సర్వీసులను పెంచకపోవటం వల్లనే విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి విద్యార్థులకు ప్రమాదకరమైన ప్రయాణం లేకుండా చర్యలు తీసుకోవాలని, "చేతులు కాలాక ఆకులు పట్టుకున్న" చందాన ప్రమాదం జరిగాక బాధపడటం కంటే, ముందుగా చర్యలు తీసుకుని ప్రమాదాలు నివారించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.




రహదారి ప్రక్కనే కొన్ని సంవత్సరాలకు వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నాను. బస్సులు కొరత వలన విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కేవలం ఉచిత బస్సు కల్పించడం వలనే ఈ పరిస్థితి కాదు. ఉదయం 8: 00 నుండి 9:00 గంటల మధ్య రాయవరం నుండి చాలామంది విద్యార్థిని,విద్యార్థులు రామచంద్రపురం కాలేజ్ లకు అధిక సంఖ్యలో వెళ్తుండడం వలన రద్దీ పెరిగిపోతుంది. బస్సు లో నిలవడానికి సైతం చోటు సరిపోక, సమయానికి చేరాలన్న తొందరలో పుట్ బోర్డు పైనే వారు నిలబడి, బస్సును పట్టుకుని వేలాడుతున్నారు. ఇరుకు రహదారి కావడంతో వారికి చేయి జారినా, పట్టు తప్పినా ఆ విద్యార్థుల కుటుంబాలకు తీవ్రశోకం మిగులుతుంది. ముఖ్యంగా ఆ సమయంలో అధికారులు మరొక బస్సును అదనంగా నడిపితే సమస్యను పరిష్కరించవచ్చు.

**నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వ్యాపారి, రాయవరం**



నేను రామచంద్రపురంలో ఇంజనీరింగ్ చదువుతున్నాను. కాలేజీకి వెళ్లడానికి ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తాను. ప్రతిరోజు ఉదయం 8:00 గంటలకే రాయవరం బస్టాండ్ కు తోటి విద్యార్థులతో కలిసి చేరుకుంటాము. సమయానికి కాలేజ్ కి చేరుకోవడం కోసం బస్సు కోసం ఎదురు చూస్తాము. కానీ అప్పటికే బస్సు నిండిపోవడంతో మేము ఎక్కువమంది నిలబడిన చోట, డ్రైవర్ బస్సును ఆపకుండా వేగంగా ముందుకు నడపడం తో ఆ బస్సు వెనక మేము పరిగెత్తడం చాలా ఇబ్బందికరంగా ఉంది. బస్సు లోపల స్థలం లేక ప్రమాదం అని తెలిసిన ఫుడ్ బోర్డు పైనే ప్రయాణం చేస్తున్నాము. భయం భయంగానే ప్రయాణం చేసి కళాశాలకు వెళ్లాల్సి వస్తుంది. రామ చంద్రపురం, అనపర్తి మధ్య నడిచే మూడు బస్సులతో పాటు ఉద యం సమయంలో మరొక బస్సు అదనంగా నడిపితే బావుంటుంది.

**బైలపూడి హరి సూర్య భాస్కర్, విద్యార్థి, రాయవరం**

## వరద తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**డి ఆర్ ఓ కే మాధవి**



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 30:** గోదావరి వరద ప్రభావం తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఓ కొత్త మాధవి అధికారులను ఆదేశిం చారు. శనివారం ము మ్మిడివరం మండ లంలో గోదావరి ఉధృతి వరద ప్రభావ పరిస్థితుల పట్ల ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు గోదావరి తాజా వరద పరిస్థితుల నేపథ్యం లో వరద హెచ్చ రికలకు అనుగుణంగా గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలన్నా రు వరద తాజా పరిస్థితి, సహాయ కార్యక్రమాలు పట్ల రెవిన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, విషరీష్, ఐసిడియస్, తదితర శాఖల అధికారు లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ముంపు బారిన పడే ప్రాంతాలలో, త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 8, 9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సి లకు తరలించాలని, ఒక్క గర్భిణీ కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొకసారి పరిశీలన చేసుకోవాలన్నా రు. ముంపు ప్రాంతాల్లో పిల్లలకు పాలు ఇబ్బందులు లేకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా నివాస ప్రాంతాల్లో పర్య టించి ముంపు బాధితులకు అండగా భరోసాగా నిలవాల న్నారు బోట్లు లైఫ్ జాకెట్సు, వంటి జాగ్రత్తలతో సహాయ క చర్యలకు సన్నద్ధం కావా లన్నారు. గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచాలని మత్యశాఖ అధికారులు ఆదేశించారు. గోదావరి నదీపరీవాహక ప్రాంతా లలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. బోట్లు, మోటరు బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలుపట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయ రాదని సూచించారు. ఇప్పటికే మూడు నెలలకు సరిపడా నిత్యావ సర సరుకులను ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకా ణాలలో నిల్వ లు ఉంచడం జరిగింద న్నారు.ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, సమస్యను కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగు తుందని డిఆర్ఓ స్పష్టం చేశారు. తాసిల్దార్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్లో పిల్లి సత్య రమేష్ పదవీ విరమణ సత్కార వీడ్కోలు సభ

**విద్య, ఉపాధి విస్తరణకు సంక్షేమ పథకాల అమలకు**
**రమేష్ కృషి మరువలేనిది ఏవో కడలి కాశీ విశ్వేశ్వరరావు**



**అమలాపురం , జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 30:** వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, విద్యా మరియు ఉపాధి అవకా శాల విస్తరణకు, సంక్షేమ పథకాల అమలుకు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పిల్లి సత్య రమేష్ చూపిన కృషి మరువలేనిదనీ కలెక్టరేట్ ఏవో కాశీ విశ్వే శ్వరరావు అన్నారు శనివారం స్థానిక అంబేద్కర్ భవనం నందు బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్ పదవీ విరమణ సత్కార వీడ్కోలు సభ నిర్వహించా రు ఈ సందర్భంగా ఎ వో మాట్లా డుతూ సుమారు 41 సంవ త్సరాలు పాటు వివిధ హో దాలలో పనిచేస్తూ జిల్లా స్థాయి లో ప్రజల అభ్యర్థన లను ఓర్పుతో విని, వాటి పరిష్కా రానికి కృషి చేసిన తీరు మన అందరికీ ఆదర్శనీయమన్నారు సహచరులకు మార్గదర్శ కుడిగా, ప్రజలకు ఆప్తుడిగా, అధికారులకు విశ్వసనీయు డిగా ఆయన నిలిచారన్నా రు ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, మానవతా విలువలు మన అందరికీ స్ఫూర్తిగా నిలుస్తా యన్నారు నేడు మనమం దరం రమేష్ పదవి విరమణ సన్మానం కోసం ఒకచోట చేరడం ఎంతో గర్వకారణమన్నారు, పలువురు వక్తలు ప్రసంగిస్తూ ఆయన సేవలు, స్ఫూర్తి మాత్రం ఎప్పటికీ మన జ్ఞాపకాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయన్నారు. భవిష్యత్ జీవితం ఆరోగ్యం, ఆనందం, సంతోషాలతో నిండిపోవాలని మనసారా కోరుకున్నారు. ఈ వీడ్కోలు సభలో వసతి గృహ సంక్షేమ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై వీడ్కోలు పలికారు.

## మీ కపట నాటకాలు ఆపండి..

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరతపై చేస్తున్న ఆందోళనలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖండించారు. ఇదంతా కపట నాటకమని మండిపడ్డారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా? యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని విషయమని పదేళ్ల మీ పాలనలో మీకు తెలియదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. రైతుల ముసుగులో మీ ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం అంటూ ప్రశ్నించారు. జియో పాలిటిక్స్ వల్ల దేశీయ ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు అంటూ మండిపడ్డారు. యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు ఎందుకని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మీకు తెలియదా, కేంద్ర ప్రభుత్వ

# ఎడిటర్ వాయిస్

## ప్రథమ స్వాతంత్ర్య చారిత్రక నేపథ్యం

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. 1857 మే 10 న మీరట్‌లో సిపాయీలతో మొదలైన తిరుగుబాటు, మే 11న సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించడం, ఈ క్రమంలో తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరై లో జరిగిన యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. "ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది". తిరుగు బాటుకు ముఖ్య కారణ నేపథ్యాన్ని పరిశీలిస్తే...1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫిల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు. అయితే బ్రిటీష్ వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి. 1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయ పరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు. మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్ గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటకీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరైలో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# హరికథా పితామహుడు






తెలుగువారి కళాసాహిత్య సంగీత చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని సృష్టించిన అపురూప కళారూపం హరికథ. కేవలం ఒక్క కళాకారుడు సంగీత, సాహిత్య, నృత్య, అభినయ కళాభినివేశంతో మృదంగం, వయొలిన్ వాద్య సహకారంతో శ్రోతలను ఆధ్యాత్మిక, కళాసాగరంలో ఓలలాడించే కళారూప సృష్టి హరికథ. సంగీతం, సాహిత్యం మరియు నృత్యాల మేళవింపుతో హరికథ ప్రక్రియని సృజించి 'హరికథ పితామహులుగా, కథావాగ్గేయకారులు'గా ప్రఖ్యాతిగాంచారు ఆదిభట్ల నారాయణదాసు. ఆయన ప్రాచీన వాగ్గేయకారుల కోవకు చెందినవారు. కవిత్వం, సంగీతం, నాట్యం అనే మూడు రంగాలలోనూ తనకున్న ప్రతిభను జోడించి నారాయణదాసు హరికథ అనే కళను అత్యున్నత శిఖరాలకు చేర్చారు. మూడింటి కలయికకూ భక్తి అనే భావం ప్రాణంగా హరికథలు రచన చేసి, తెలుగు నాటనే కాక ఇతర రాష్ట్రాల్లో కూడా హరికథా ప్రదర్శనలిచ్చి ప్రజల మన్ననలను పొందిన కళాకారుడాయన. హరికథ' అనే పేరువింటే నారాయణదాసు, నారాయణదాసుగారు పేరువింటే 'హరికథ' తెలుగు రాష్ట్రములలో వెంటనే స్ఫురిస్తాయి. నారాయణదాసుగారు జగత్ప్రసిద్ధులైన హరికథక పితామహులు, కారణ జన్ములు, విద్వత్కవీంద్రులు, భక్తాగ్రణ్యులు. తాము జీవితంలో భక్తినీ, రక్తినీ, ముక్తినీ పుష్కలంగా పొంది తమను దర్శించిన వారికీ, విన్నవారికీ, శుశ్రూష ఒనర్చినవారికీ వాటిని ప్రసాదించిన మహానుభావులు. వేదశాస్త్ర పురాణేతిహాసాదులలోని సర్వసారజ్ఞులు. సంగీత, సాహిత్య, కవితా, నృత్య వాద్యములలో అసమాన ప్రజ్ఞాధురీణులు, కళాప్రపూర్ణులు, సర్వస్వతంత్రులు. శృంగారరస భరితులు, సరస్వతీ అంశ సంభవులు, గానగంధర్వులు. హరికథారచనకు, ప్రచారానికి మార్గదర్శకులు. పంచముఖి, షణ్ముఖివంటి అసాధ్యములైన తాళములలో రచనలుచేసి, గానంచేసి విద్వాంసుల మన్ననలు పొందిన ఘనవిద్వాంసులు. సహజ పాండిత్య మండితులై సంగీతము, సాహిత్యము, నాట్యము, పాత్రాభినయము, కవిత్వము, వేదాంతము, వ్యాకరణము, జ్యోతిష్యము, ఆయుర్వేదము ఆది విద్యలలోని సంస్కృతము, ఆంధ్రము, హిందీ, ఉర్దూ, పారసీకము, అరబ్బీ భాషలయందు అసమానమైన పాండిత్యమును సంపాదించారు. తారకం, హరికథామృతం అనే సంస్కృత కావ్యాలను రచించి జర్మను పండితుల మెప్పు పొందారు. ఋగ్వేదాన్ని స్వర సహితంగా అచ్చ తెనుగులోనికి అనువదించి వేదంలోని విజ్ఞానాన్నీ, మంత్రమహిమని తెలుగువారికి తెలియచేసారు. ఆంగ్లభాషనుండి వివిధ కవుల రచనలు కొన్ని కొన్నిటిని విశ్లేషించి 'షేక్స్పియర్ నాటక రంగములోని ఘట్టములను హృద్యముగా తెలుగు లోకి అనువదించారు. ఆయన గాత్ర నిస్వనంలో మైకు, లౌడ్ స్పీకర్లు సహజంగానే అమరి ఉన్నాయంటారు. కంఠం ఎత్తిపాడితే అయిదువేల శ్రోతలకైనప్పటికీ అవలీలగా అందే గాత్ర సౌలభ్యం ఉండేదట.

శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 1864 ఆగష్టు 31న ఆంధ్రప్రదేశ్ లోని నాటి పార్వతీపుర సమీప అజ్జాడ అనే గ్రామంలో (ప్రస్తుతం విజయనగరం జిల్లా) వేంకటచయన, లక్ష్మీనరసమాంబలకు జన్మించారు. ఆయన అసలు పేరు సూర్యనారాయణ. హరికథకుడిగా ప్రసిద్ధి చెందాక ఆయన నారాయణ దాసుగా మార్చుకున్నారు. ఏకసంథాగ్రాహిగా, చిరు ప్రాయంలోనే పద్యాలు, శ్లోకాలు విని కంఠస్థం చేసేవారు. కేవలం ఐదేళ్ళ వయసులో నే భాగవతంలోని పద్యాలు ఎన్నో చెప్పేవారట. హరికథ అంటే ఏమిటో తెలియని కాలంలో తెలుగు రాష్ట్రములలో దాన్ని రుచి చూపడమేకాక పలువురికి ఉపదేశించిన మహోపాధ్యాయులు. కవిత్వం చెప్పే నైపుణ్యంకూడా ఉండేది. పోతన భాగవతము వలన ప్రభావితులై, ఎన్నో హరికథలను రచించారు. కథాకాలక్షేపము విలక్షణమైనది. స్వవిరచిత కథతో, కవిత్వము, పాటలతో పామరులను సైతం చమత్కారముగ మాటలతోను మెప్పించేవారట. మైసూరు మహారాజు దర్బారులో తన వీణావాద్య కౌశల్యంచే మహారాజు మెప్పుపొంది సన్మానాలు అందుకొన్నారు. మహారాజు గాత్రాన్ని ఫోనోగ్రాముద్వారా రికార్డు చేయించుకొని తరచూ వినేవాడట. విజయరామ గాన కళాశాల ప్రథమ ప్రధానాచార్య (1919లో) పదవిలో 17 ఏళ్లు పని చేశారు. జానకీశపథము, రుక్మిణీ కళ్యాణము, గజేంద్ర మోక్షము, ప్రహ్లాదచరిత్ర, ధ్రువోపాఖ్యానము, మార్కండేయోపాఖ్యానము, భీష్మ చరిత్రము, సావిత్రీ చరిత్రము, యదార్థ రామాయణము మున్నగు హరికథలు, హరికథలు రచించారు. పెక్కు శతకములను (శ్రీరామచంద్రశతకము, కాశీ శతకము), కావ్యములను (ఉమర్ ఖయాం, బాటసారి), జగజ్జ్యోతి అనే వేదాంత గ్రంథమును, తారకమను శృంగార ప్రబంధమును, 'నవరసతరంగిణి' అను సంగీతశాస్త్ర గ్రంథమును రచించినారు. భారత కోకిల' సరోజినీదేవి నాయుడు, 'విశ్వకవి' రవీంద్రనాథ్ ఠాకూర్, సుప్రసిద్ధ గాయనీమణి జానకిబాయి, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, వంటి మహనీయుల ప్రశంసలనందుకొన్న ప్రతిభాశాలి. ఆయన రచించిన 'జానకీ శపథం' (ఉత్తర రామచరిత్ర) హరికథ ఒక సంగీత కళాఖండం. అందులో ఆయన పూర్వాంగ, ఉత్తరాంగములకు చెందిన 35 రాగాలను తీసి, వాటిలో కీర్తనలు వ్రాసారు. ఆ కీర్తనలు గానం చెయ్యడం సామాన్య సంగీత కళాకారులకు కష్ట సాధ్యం. కలకత్తానుండి కన్యాకుమారి వరకు దాను దేశ పర్యటనలు చేసేవారు. చిన్న గ్రామాలు, పట్టణములు, సంస్థలు విద్వత్సభలలో, దేవాలయాలలో, రాజ దర్బారులలో, అంతఃపురాలలో దాసుగారు చేసిన హరికథా కార్యక్రమాలు వేలకువేలు ఉన్నాయి. సామాన్యులు మొదలుకొని ప్రతిభావంతులు, అష్టావధాన శతావధానులు చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, కాశీ కృష్ణమాచార్యులు, జంధ్యాల పాపయ్యశాస్త్రి, సర్వేపల్లి రాధాకృష్ణ (రాష్ట్రపతి)... ఒక్క రేమిటి అన్ని వర్గాల వారు వేలాది దాసుగారి హరికథా గానానికి, కవితాశక్తికి, సంగీత – లయల పాండిత్యానికి, ముగ్ధులై ఆనందించేవారట. సుమారు ఆరున్నర దశాబ్దాల సంగీత, సాహిత్య, హరికథా కళా ప్రస్థానంలో ఆయన అందుకోని సన్మానం లేదేమో. రాజ సన్మానాలూ, పౌర సన్మానాలూ, బిరుదు ప్రదానాలూ, గజారోహణలు, సువర్ణ ఘంటాకంకణ ధారణలూ, గండపెండేర ధారణలూ ఇలా ఎన్నెన్నో గౌరవాలు ఆయనకు లభించాయి. దైవ సంకల్పమో, యాదృచ్ఛికమో గాని, త్యాగరాజు మరణించిన తిథి పుష్య బహుళ పంచమినాడే, 1945 జనవరి 2న, నారాయణదాసు దేహాన్ని వదలి వెళ్లడం విశేషం.

# చెరగని గీతలు... బాపు బొమ్మలు



ముగ్ధ మనోహర రూపాల సౌందర్యాన్ని నయనానంద కరంగా చూపే కుంచె పేరే బాపు. బాపు గీసే బొమ్మలు మాట్లాడతాయి, సిగ్గు పడతాయి, నవ్విస్తాయి, వెక్కిరిస్తాయి, సకల చేష్టలూ ప్రదర్శిస్తాయి. బాపు రేఖాచిత్రాలు ఎలా గీసినా అవన్నీ కార్టూన్లు అయి సమ్మోహన పరుస్తాయి. అందమైన అమ్మాయికి మారుపేరు 'బాపు బొమ్మ'. బాపు రమణతో కలిసి సృష్టించిన బుడుగు, సీగాన పెసూనాంబ, రెండుజెళ్ల సీత, అప్పుల అప్పారావు, గిరీశం, లావుపాటి పెళ్ళాం-బొచ్చుకుక్క లాంటి బుజ్జి మొగుడూ... వీరంతా గుర్తుకు వస్తే నవ్వు కాకుండా ఉండడం అసాధ్యం. బాపు వర్ధంతి ఆగస్టు 31న ఆ సందర్భంగా బాపు జ్ఞాపకాలు కొన్ని. బాపు (డిసెంబరు 15, 1933 – ఆగస్టు 31, 2014) బాపు గీత, బాపు వ్రాతలను తెలుగువారి సంస్కృతిలో భాగం చేసుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి బాపు. ఆయన చిత్రం ప్రచురించని తెలుగు పత్రికలు బహు అరుదు. బాపు అసలు పేరు సత్తిరాజు వెంకట లక్ష్మీనారాయణ. బాపు డిసెంబరు 15, 1933 వ సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం మండలం కంతేరులో వేణు గోపాల రావు, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించాడు. 1955 వ సంవత్సరంలో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి లాయర్ పట్టా పుచ్చుకున్నాడు. అదే సంవత్సరం ఆంధ్ర పత్రిక దినపత్రికలో వ్యంగ్య చిత్రకారునిగా చేరారు. బాపు చిత్రకళ ఒక విషయానికి పరిమితం కాలేదు. 1945 నుండి బాపు చిత్రాలనూ, వ్యంగ్య చిత్రాలనూ, పుస్తకాల, పత్రికల ముఖ చిత్రాలనూ, కథలకు బొమ్మలనూ, విషయానుగుణ చిత్రాలనూ పుంఖాను పుంఖాలుగా వేశాడు. కొత్త రచయితలూ, ప్రసిద్ధ రచయితలూ, పురాణాలూ, జీవితమూ, సంస్కృతీ, రాజకీయాలూ, భక్తీ, సినిమాలూ – అన్ని రంగాలలో ఆయన గీతలు వాసికెక్కాయి. దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండి తెరపై సృష్టించారు. అందులో 'ముత్యాల ముగ్గు' సినిమాను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మరచిపోలేరు. బాపు దర్శకత్వంలో వచ్చిన తెలుగు, హిందీ సినిమాలు అవార్డులు, రివార్డులు పొందటమతో పాటు అచ్చ తెలుగు సినిమాకి ఉదాహరణలుగా చరిత్రలో నిలిచిపోయి. బాపు-రమణలది అవిభాజ్య శరీరాలు. ఒకరిది లేఖా చిత్రమైతే, మరొకరిది రేఖా చిత్రం. రెండూ కలిస్తే మనోహర చిత్రం... అదే చలనచిత్రం. అందుకే బాపు, రమణ లను వేరు చేసి చూడలేం. 1942లో అప్పటి మద్రాసులోని పీఎస్ హైస్కూల్లో ఐదు, ఆరు తరగతులు కలిసి చదువు కున్నప్పటి నుంచి బాపు, రమణల మధ్య స్నేహం పరిమళించింది. అది చివరి వరకూ కొనసాగింది. పాఠశాల రోజుల్లోనే 'బాల' అనే చిన్నపిల్లల మ్యాగజైన్కు 'అమ్మమాట వినకపోతే' అనే కథను రమణ రాస్తే, దానికి బాపు బొమ్మలు వేశారు. అలా వారి ప్రయాణం మొదలైంది. . రమణ రాత, బాపు గీతలో వెలువడ్డ 'కోతికొమ్మచ్చి' 'బుడుగు'లు తెలుగు సాహితీవనంలో ఎన్నటికీ వాడిపోని అక్షర సుమాలు. దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండితెరపై సృష్టించారు. అందులో 'ముత్యాలముగ్గు' సినిమాను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మరచి పోలేరు. 1967లో సాక్షి (సినిమా) చిత్రదర్శకునిగా సినిమా రంగంలో అడుగు పెట్టిన బాపు మొదటి చిత్రంతోనే ప్రశంసలు అందుకొని, మొత్తం 41 చిత్రాలకు దర్శకత్వం వహించాడు. బాపుకు స్వదేశీ, విదేశీ పురస్కారాలు ఎన్నో లభించాయి. సీతాకల్యాణం సినిమా లండన్‌లో జరిగిన ఫిలిం ఫెస్టివల్, షికాగో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. బాపు దర్శకత్వం వహించిన ముత్యాల ముగ్గు చిత్రానికి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా (1975 వ సంవత్సరం) భారత ప్రభుత్వ బహుమతి, 1986 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఎ.పి కళా వేదిక ద్వారా రఘుపతి వెంకయ్య స్మారక బహుమతి మదర్ థెరిస్సా బహూకరించగా తన స్నేహితుడు ముళ్ళపూడి వెంకట రమణతో కలిసి స్వీకరించారు. చెన్నై (తమిళనాడు) శ్రీ రాజలక్ష్మి ఫౌండేషన్ వారి రాజ్యలక్ష్మి బహుమతి 1982లో, 1991లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేట్ కళాప్రపూర్ణ, 1992లో అమెరికా తెలుగు అసోసియేషన్ వారిచే శిరోమణి బహుమతి అమెరికాలో స్వీకరణ,1993లో మిస్టర్ పెళ్ళాం సినిమాకు ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా భారత ప్రభుత్వ బహుమతి, 1995లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (%తానా%) వారిచే తెలుగు చిత్ర కళ, సాహిత్య, సాంస్కృతిక, సినిమా రంగాలకు తన ఏభై సంవత్సరాల (గోల్డెన్ జూబ్లీ సెలెబ్రేషన్) సేవకు గాను ఘన సన్మానం, బాపు మీద ప్రముఖ తెలుగు సినిమా దర్శకుడు వంశీ తీసిన డాక్యుమెంటరీ చిత్రానికి 1996 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నంది అవార్డు, 2001 జూన్ 9 వ సంవత్సరంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్టూనిస్ట్స్ వారిచే జీవిత సాఫల్య బహుమతి, 2002లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట బహుమతి, అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, తిరుపతి వారిచే ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అవార్డు, బాలరాజు కథ (1970), అందాల రాముడు (1973), ముత్యాల ముగ్గు (1975), పెళ్లి పుస్తకం (1991), మిస్టర్ పెళ్ళాం (1993), శ్రీరామరాజ్యం (2011) సినిమాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నంది పురస్కారాలు, 2013 కు ప్రకటించిన పద్మ పురస్కారాలలో కళల విభాగంలో తమిళనాడు రాష్ట్ర విభాగంలో పద్మశ్రీ బహుమతి లభించాయి. 2014 ఆగస్టు 31న చెన్నైలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాపు తిరిగి రాని లోకాలకు వెళ్లి పోయారు. కొంటెబొమ్మల బాపు/ కొన్ని తరముల సేపు/ గుండె ఊయలలూపు/ ఓ కూనలమ్మా! ఇలా ఆరుద్ర బాపుకు ఎప్పుడో చేసిన పద్యాభిషేకం బాపు అభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది





## సెప్టెంబర్ 2న ఉచిత మెగా వైద్య శిబిరం - క్యాన్సర్ టెస్టులు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో భాగంగా అమలాపురం పట్టణంలో సెప్టెంబర్ 2న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. విద్యుత్ నగర్ ప్రక్కన ఐ మైండ్స్ స్కూల్ వేదికగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు శిబిరం జరుగనుందని నిర్వాహకులు ఆర్.డి.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ సౌజన్యంతో, నల్లా శ్రీధర్ సతీమణి కీ.శే. నల్లా ఇంద్రాణి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, అమలాపురం టౌన్ జనసేన పార్టీ మరియు పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల సమన్వయంతో నిర్వహించబడుతోంది. శిబిరంలో క్యాన్సర్, గుండె సంబంధిత, గర్భ సంబంధిత వ్యాధులపై నిపుణ వైద్యులు ఉచితంగా పరీక్షలు చేయనున్నారు. ముఖ్యంగా ఉచిత క్యాన్సర్ టెస్టులు, సర్వైకల్ క్యాన్సర్ (పాప్స్మియర్), బ్రెస్ట్ క్యాన్సర్ (మెమోగ్రఫీ), నోటి క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నారు. అదనంగా ఈసిజి, లివర్, కిడ్నీ (క్రియాటిన్), షుగర్, అల్ట్రాసౌండ్, డిజిటల్ ఎక్స్‌రే వంటి వైద్య పరీక్షలు కూడా అందుబాటులో ఉంటాయి. క్యాన్సర్ వంటి ప్రాణాపాయ వ్యాధులను ముందుగానే గుర్తించి సమయానుకూలంగా చికిత్స పొందే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. వివరాలకు 8978 777 888 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చు అని నిర్వాహకులు తెలిపారు.

## పలువురుకుకి చైర్ పర్సన్ రాణి పరామర్శ....



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట పట్టణం 14వ వార్డులో ఇటీవల కాలు కి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పి ఎం పి బొక్కా వీరబాబును పరామర్శించారు.అనంతరం ఇటీవలే అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జేసీ కాలేజీ అధినేత తణుకు జయచంద్ర ప్రసాద్ (జేసీ ప్రసాద్) లను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మారేడుబాక సర్పంచ్ మట్టపర్తి గోవింద రాజు, సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగాధర్,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు తాడి రామారావు, శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చైల్డ్ మ్యారేజెస్ పై అవగాహన సదస్సు



రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :- కృతివెంటి పెర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చైల్డ్ మ్యారేజెస్ మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం కోసం విద్యను అభ్యసించాలని, 18 ఏళ్లు దాటిన తర్వాత మాత్రమే వివాహం చేసుకోవాలని, ఆరోగ్యము ఆడపిల్లలకు చాలా అవసరం అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శారద హాజరైనారు.ఈ సందర్భంగా జడ్జ్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ ఆక్ట్ గురించి మరియు చైల్డ్ మ్యారేజ్ జరుగుతున్నప్పుడు పరిసర ప్రాంతంలో ఉన్న వీఆర్వో,ఎమ్మార్వో సంబంధిత అధికారులకు తెలియజేయవలసిందిగా విద్యార్థులకు చెప్పారు.అలానే ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డాక్టర్ సత్యవాణి చైల్డ్ మ్యారేజ్ ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలు తెలియజేసి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ప్రముఖ న్యాయవాదులు డి సత్యనారాయణ ఎస్. కుమారస్వా మి,బి. శ్రీనివాస్ రావు,బి.సురేష్, కే.సతీష్ గోపి,వసంత తదిత రులు మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన న్యాయ సలహాలను అందించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వై.పద్మజ డాక్టర్ ఎన్వి.రమణ,డాక్టర్ సారా,బ్యాగ్ మేడం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎన్. సుజాత ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి వరద ప్రభావం తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**డి.ఆర్.ఓ కొత్త మాధవి**

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** గోదావరి వరద ప్రభావం తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఓ కొత్త మాధవి అధికారులను ఆదేశించారు. శనివారం ముమ్మిడివరం మండలంలో గోదావరి ఉధృతి వరద ప్రభావ పరిస్థితుల పట్ల ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు గోదావరి తాజా వరద పరిస్థితుల నేపథ్యం లో వరద హెచ్చరికలకు అనుగుణంగా గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు వరద తాజా పరిస్థితి, సహాయ కార్యక్రమాలు పట్ల రెవిన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, ఫిషరీష్, ఐసిడియస్, తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ముంపు బారిన పడే ప్రాంతాలలో, త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 8, 9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సి లకు తరలించాలని, ఒక్క గర్భిణీ కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొకసారి పరిశీలన చేసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాల్లో పిల్లలకు పాలు ఇబ్బందులు లేకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా నివాస ప్రాంతాల్లో పర్యటించి ముంపు బాధితులకు అండగా భరోసాగా నిలవాల న్నారు బోట్లు లైఫ్ జాకెట్స్, వంటి జాగ్రత్తలతో సహాయక చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్యశాఖ అధికారులును ఆదేశించారు. గోదావరి నదీపరీవాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



బోట్లు, మోటరు బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలుపట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదని సూచించారు. ఇప్పటికే మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకాణాలలో నిల్వలు ఉంచడం జరిగిందన్నారు.ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, సమస్యను కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగు తుందని డిఆర్ఓ స్పష్టం చేశారు.తహసీల్దార్ సుభాష్ తదితరులు కూడా పాల్గొన్నారు

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలు వీరే

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** శుక్రవారం అర్ధరాత్రి వరకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతల వివరాలను కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు.స్ట్రాంగ్ మెన్ విన్నర్ కే.దుర్గా శివకుమార్ ( కాకినాడ), స్ట్రాంగ్ మెన్ రన్నర్ కె.మోహన్ (కాకినాడ), స్ట్రాంగ్ ఉమెన్ విన్నర్ డి. అఖిల దేవి (రామచంద్రపురం ), స్ట్రాంగ్ మెన్ రన్నర్ వై.ఇందిరా ( అమలాపురం), స్ట్రాంగ్ మాస్టర్ విన్నర్ డి. నాగేశ్వరరావు (ద్రాక్షారామం ), బి. అప్పన్న (అమలాపురం) టైటిల్స్ ను గెలుచుకున్నారు. అదేవిధంగా ప్రతి కేటగిరి లోను ఉమెన్ విభాగంలో 66 కేజీలు కేటగిరిలో ఎస్.స్పందన (రాజోలు), 74 కేజీల కేటగిరీలో పి.దీవెన (కాకినాడ ), 83 కేజీల కేటగిరీలో డి.అఖిల దేవి (రామచంద్రపురం ), బాలుర సబ్ జూనియర్ విభాగంలో 53 కేజీల కేటగిరిలో పి.వీరేంద్ర (కాకినాడ ), 59 కేజీల కేటగిరీలో జె.జితేంద్ర దొర (అమలాపురం), 66 కేజీల కేటగిరీలో కె.సాయి మణికంఠ (కాకినాడ), 74 కేజీల కేటగిరిలో ఎం.ఎస్ విన్( జగంపేట ), మెన్ విభాగంలో 59 కేజీల కేటగిరీలో వై.రాజు (రాజమండ్రి ),66 కేజీల కేటగిరీలో ఎం.రాహుల్ బాబు (అమలాపురం ), 74 కేజీల కేటగిరీలో కే.దుర్గా సాయి కుమార్ ( కాకినాడ),83 కేజీల కేటగిరిలో కె. మోహన్ (కాకినాడ ), 93 కేజీల కేటగిరిలో కె. సుధీర్ ( మల్కిపురం), 105 కేజీల కేటగిరిలో బి.అనూష్ బాబు (మురమళ్ళ ), మాస్టర్స్ విభాగంలో 83 కేజీల కేటగిరీలో డి.నాగేశ్వరరావు (ద్రాక్షారామం), 93 కేజీల కేటగిరీలో బి.అప్పన్న (అమలాపురం) ప్రథమ స్థానాలను గెలుపొందారు. ఈ పోటీలకు జడ్జిస్ గా డి.వి.డి



సత్యనారాయణ, ఎం.వి. సముద్రం, వి. నరేష్, జి.గణేష్ బాబు, డి.ఆర్.కె. నాగేశ్వరరావు, ఎస్.కే.వలీ సాహెబ్ %ఽ% పి. జోసెఫ్ లు వ్యవహరించారు. ఈ పోటీల అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పప్పుల శ్రీరామ్ చంద్ర మూర్తి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎనుముల కృష్ణ పద్మరాజు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గారపాటి చంద్రశేఖర్, రాష్ట్ర వైసీపీ నాయకులు చెల్లిబోయిన శ్రీనివాస రావు, జిల్లా బిజెపి నాయకులు మోకా సుబ్బారావు, అమలాపురం వైస్ ఎంపీపీ అడప వెంకట సుబ్రహ్మణ్యం, ఆశెట్టి ఆదిబాబు, నమ్మిన వీరబాబు, సాకూరు దివ్య తేజ స్కూల్స్ కరస్పాండెంట్ ఎం. ప్రతాప్, కల్వకొలను బాబు, ఎరుబంటి చంటి, గొల్లకోటి నారాయణరావు, పసుపులేటి శ్రీను, చిక్కం రాజబాబు, నగబేరి కృష్ణమూర్తి,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# టైలర్‌ల సమస్యలు పరిష్కరించాలి

**జిల్లా టైలర్ ఉపాధ్యక్షులు జేజిబాబు...**

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న టైలర్ల సమస్యలు పరిష్కరించాలనీ రాష్ట్ర టైలర్స్ సంక్షేమ సంఘం నాయకులు, జిల్లా టైలర్ సంఘం ఉపాధ్యక్షులు దార్ల జేజి బాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన తాడేపల్లిగూడెం ఆకాశపు స్వామి ను జిల్లా టైలర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు దార్ల జేజిబాబు సత్కరించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఎన్నికైన స్వామి జిల్లా టైలర్స్ నాయకులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి దర్జీలకు ప్రభుత్వ పథకాలు ద్వారా లభించే లబ్ది ప్రతి జిల్లాకు గ్రామాలకు ప్రతి ఒక్కరికి వర్తించలా తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. సొసైటీలను ఫెడరేషన్ లో విలీనం చేయడానికి తాను కృషి చేస్తానని చెప్పారు. ఈ అంశం ప్రభుత్వం దృష్టిలోకి వెళ్లే విధంగా మాట్లాడి ప్రభుత్వం ద్వారా ఐడెంటి కార్డులు ప్రతి టైలర్ కి సమకూర్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర చైర్మన్ స్వామి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దర్జీ గర్జన సభ నిర్వహిస్తామన్నారు. పేద టైలర్ల అభివృద్ధికి సొసైటీలు ఫెడరేషన్ లో విలీనం చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వానపల్లి ప్రసాద్ రావు, (నారాయణపురం) , నేలటూరి సత్యనారాయణ, (ద్వారకా తిరుమల), ఆలమూరు జక్కం శెట్టి స్వామి , మండపేట దార్ల జేజిబాబు, ఆలమూరు కడలి వెంకటేశ్వరరావు,ఏలూరు దొడ్డి నాగేశ్వరరావు, నారాయణపురం రత్నాజీ,ద్వారకాతిరుమల జంగం లక్ష్మణరావు, గుడివాడ అంజలీదేవి, ద్వారకాతిరుమల దీపాల దుర్గ,ఏలూరు ఖండవల్లి దివ్యవాణి, తాడేపల్లిగూడెం లక్ష్మీ టైలర్స్,




తదితరులు పాల్గొన్నారు. అనంతరం దర్జీ ల సమస్యలు పరిష్కారం కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

## వినాయక నిమజ్జనాలకు పటిష్ట బ్యాందొబస్తూ డిఎస్పీ రఘువీర్

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వినాయక విగ్రహ ఉత్సవ ఆర్గనైజింగ్ కమిటీలకు డిఎస్పీ పలు సూచనలు చేశారు.డివిజన్ పరిధిలో సుమారు 670 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారని,గత ఏడాది కంటే ఈ ఏడాది వినాయక విగ్రహాలు ఎక్కువగా ఏర్పాటు చేయడం వల్ల ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం వరద ప్రభావం ఎక్కువ గా ఉన్న నేపథ్యంలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసే కోటిపల్లి, కపిలేశ్వరపురం గోదావరి ఘాట్ ల వద్ద,రద్దీ ని దృష్టిలో పెట్టుకుని పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.



## శ్రీశైల గాయత్రి పీఠ ఉత్తరాధికారిగా తేజేస్వర శర్మ



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్.** ప్రముఖ శైవ క్షేత్రమైన గాయత్రీ పీఠ ఉత్తరాధికారిగా కారుపర్తి తేజే స్వర శర్మ నియమితు లయ్యారు.ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ దేవ బ్రాహ్మణ దేవాంగ పండిత అర్చక పురోహిత పరిషత్ కార్యవర్గ సభ్యులు పీఠాధిపతి తో పాటు ఉత్తరాధికారి నియామకాలు చేపట్టారు.పీఠాధిపతి గా చల్లా రామారావు,ఉత్తరాధికారిగా తేజేస్వర శర్మ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమం చీరాల లో పూర్తిచేసినట్లు పరిషత్ తెలిపింది. కాగా ఉత్తరాధికారిగని యమితులైన తేజేస్వర శర్మ దేవీ ఉపాశకులు,ప్రశ్న శాస్త్ర పండితులు,మంత్ర శాస్త్ర ప్రావీణ్యులు,దైవజ్ఞ రత్న బిరుదాంకితులు.

## ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐ జె యు ) నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా పరసా



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐ జె యు ) నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా పరసా సుబ్బారావు (సాక్షి) ఎన్నికయ్యారు. రిపోర్టర్ గా 35 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న సుబ్బారావు ఈనాడులో దీర్ఘ కాలంగా పనిచేశారు. ప్రస్తుతం సాక్షి టౌన్ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఏ పి యు డబ్ల్యు జే సంఘంలో ఆది నుంచి పనిచేసారు. సెప్టెంబర్ నెల చివరిలో బీహార్ లో జరిగే నేషనల్ కౌన్సిల్ సమావేశంలో సుబ్బారావు పాల్గొంటారు.

## ఆకట్టుకున్న మట్టి గణనాథుడు... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం....



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదాన్ని ఆదర్శంగా తీసుకుని స్థానిక మండపేట మున్సిపల్ గ్రంధాలయం వద్ద గల రావిచెట్టు సెంటర్ లో గత 7 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా దంగేటి మణికంఠస్వామి ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిష్ట చేసి ప్రతిరోజు విశేష పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అందులో భాగమై తాను కూడా పూర్తిగా మట్టితో తన స్వహస్తాలతో తయారు చేసిన ఈ మట్టి గణనాథుడిని ప్రతిష్టించడం జరిగిందని అన్నారు. గణేష్ ఉత్సవాలు చేసే యువకులు అందరూ కూడా తొలినాథుడు ఆదిదేవుడైన వినాయకుడిని మట్టితో తయారుచేసి పూజించడం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని అంతేకాకుండా పర్యావరణాన్ని కాపాడే యజ్ఞంలో ఒక భాగం అవుతారని మణికంఠస్వామి అన్నారు.

## టిడ్కో అపార్ట్మెంట్ల మరమ్మత్తు పనులు పరిశీలన...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట పట్టణం 20వ వార్డు టిడ్కో అపార్టుమెంట్లు 59 నుండి 66 బ్లాక్ లు వద్ద ఏర్పడిన వాటర్ పైప్ లైన్ లీకేజీ మరమ్మతుల పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశం లో అక్కడి ప్రజలు నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే చర్యలు చేపట్టినట్లు చెప్పారు.తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ రాణి కు అక్కడి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అపార్ట్మెంట్ వాసులు కే విజయ దుర్గా, జ్యోతి, రజియా బేగం, రేష్మ, శ్రీదేవి, శ్రీనివాస్, కరీమున్నిసా, రబి యా , పద్మావతి,లక్ష్మి దుర్గా, లలిత, కుమారి, ప్రసాద్, భాను, శ్రీదేవి, గంగరాజు ,సత్తిబాబు దుర్గారావు, వరలక్ష్మి, సుబ్బలక్ష్మి రమేష్, రమణ కుమారి,మున్సిపల్,టిడ్కో, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిప్రియ సేవా సమితి 161 వ వారం అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సాయిప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కేంద్రం పిఠాపురం పశువుల సంతలో అన్నదాతలైన రైతులకుగా నిరవధికంగా వారానికి ఒక రోజు చొప్పున శనివారం మధ్యాహ్నం పూట ఆంధ్రా అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గుర్తుగా డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో నిర్వహిస్తున్న అన్నదానం ఈ శనివారంతో 161 వ వారానికి చేరుకుంది. అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అన్న లోకోక్తి అనుసారం దేశానికి వెన్నెముకైన అన్నదాతకు పెట్టెడు అన్నం పెట్టి వారిని ఆదుకుంటే అదే మహా భాగ్యమని భావించిన కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ తలంచారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ స్థానికంగా 2010 లో సాయిప్రియ సేవా సమితిని స్థాపించి, దానికి వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతూ శంఖవరం మండలం కత్తిపూడి కేంద్రంగా సాయిప్రియ సేవా సమితి ద్వారా వివిధ ప్రజాభివృద్ధి, సంక్షేమ, అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను 15 ఏళ్ళుగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నసదుపాయ కేంద్రం పేరుతో పిఠాపురం పట్టణంలో పశువుల సంత కేంద్రంగా రైతులు, పశువుల బేరగాళ్ళు, మధ్యవర్తులు, స్థానిక వివిధ ఆస్పత్రులకు వచ్చే దూర ప్రాంతాల రోగులకూ ప్రతీ శనివారం మధ్యాహ్నం అన్నదానాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ఈ అన్నదానం ఈ శనివారంతో 161'వ వారానికి చేరుకుంది. దీనిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు. నేటి మధ్యాహ్నం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రులకు వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 600 మందికి అన్నదానం చేశారు. ఆహార పదార్థాల వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన వారిని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. తమ ఈ సేవలను పిఠాపురం పశువుల సంతకు వచ్చే రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియా సేవా సమితి ప్రధాన కార్యాలయం ఓ ప్రకటనలో కోరింది.


## డిమాండ్ మేరకు ఇసుక సరఫరా చేయాలి కలెక్టర్

**ఆర్డీవో, భూగర్భ గనుల శాఖ అధికారులు కు ఆదేశాలు**




**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 30:** జిల్లాలో నిర్మాణ రంగాలకు అవసరమైన డిమాండ్ మేర కు స్టాకు యార్డు ల ద్వారా ఇసుక ను సరఫరా చేయా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆర్డీవోలు భూగర్భ గనుల శాఖ అధి కారులు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సభ్యుల తో జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతిలేని స్టాక్ పాయిం ట్ల వద్ద ఇసుకను స్వాధీనం చేసుకో వాలని ఆదేశిం చారు.ఇప్పటికె కపిలేశ్వ రపురం ఇసుక రీచ్ వద్ద 55 వేల మెట్రిక్ టన్నులు అమ లాపురం నందు 2,360 మెట్రిక్ టన్నులు పి గన్నవరం లో 436 మెట్రిక్ టన్నులు స్వాధీనం చేసుకు న్నట్టు తెలిపారు. స్వాధీన పరుచుకున్న ఇసుకను టన్నుకు నిర్దేశించిన ఖర్చును రాబడుతూ సరఫరా చేయాలని ఆదేశించారు వర్షాకాలం డిపోల లో ఇసుక అమ్మకాలు, స్టాక్ యార్డ్ లో నుండి డిమాండ్ కు అనుగుణంగా చేయాలన్నారు. జిల్లావ్యా ప్తంగా పది వేల మెట్రిక్ టన్నుల వరకు నిర్మాణ రంగాలకు రోజువారిగా డిమాండ్ ఉందని ఆ ప్రకారం సప్లై చేయాలని ఆదేశిం చారు. మండల డివిజన్ స్థాయిలలో నియమింపబడ్డ టాస్కోర్స్ టీములు పర్య వేక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ పారద ర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ హియరింగ్ , సి ఆర్ జెడ్ పర్యావరణ అనుమతులు అంశాలపై సమీక్షించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి, ఆర్డీవోలు పి శ్రీకర్ దేవరకొండ అఖిల, డిపిఓ శాంతిలక్ష్మి భూగర్భ గనుల శాఖ ఏడి ఎల్ వంశీధర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు, రహదారులు భవనాల శాఖ జలవనరుల శాఖ ఇంజనీర్లు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ సు విజయ్

## అధికారులు అప్రమతంగా ఉండాలి.. ఆర్డీఓ అఖిల



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** కోటిపల్లి గ్రామ ప్రజలు వరదలు పట్ల అప్రమతంగా ఉండాలని రామచంద్ర పురం ఆర్డీఓ అఖిల తెలిపారు. వరదలను దృష్టిలో పెట్టుకుని కోటిపల్లి గ్రామ ప్రజలకు పునరావాస కేంద్రంగా జిల్లా పరిషత్ హై స్కూల్ని ఏర్పాటు చేశామని చెప్పారు. వరదల దృష్ట్యా అన్ని డిపార్ట్మెంట్ అధికారులు అప్రమత్తంగా,ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## ఎరువుల కొరతను పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం





**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వెల్లడి**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గత కొద్ది రోజులుగా నెలకొన్న ఎరువుల కొరత కారణంగా రైతులు ఎదుర్కొన్న సమస్యలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పెద్ద మొత్తంలో ఎరువులను రాష్ట్రానికి రప్పించి ఎరువుల కొరత సమస్యను పూర్తిగా పరిష్కరించిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. మండల వ్యవసాయశాఖ అధికారుల అధ్వర్యంలో సహకార సంఘాల్లో ప్రత్యేక ఏర్పాట్లను చేసి వాటి ద్వారా నిర్ణీత రాయితీ ధరలకే విక్రయిస్తూ ప్రతీ రైతుకు అవసరమైన ఎరువులను సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే చెప్పారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడి గ్రామంలో శనివారం రైతులకు ఎరువుల పంపిణీని ఎమ్మెల్యే సత్యప్రభ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులు, గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు."రైతుల కష్టాల్లో అండగా నిలబడటం కూటమి ప్రభుత్వ కర్తవ్యం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ సరిపడా ఎరువులు అందేలా నిరంతరం కృషి చేస్తూనే ఉంటాము" అని ఎమ్మెల్యే సత్యప్రభ రైతులకు తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ', సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి, పంటలకు గిట్టుబాటు ధర వంటి అనేక అంశాల్లో రైతులకు అండగా ఉందని, భవిష్యత్తులో మరింత బలమైన సహకారం అందిస్తుందని ఆమె పేర్కొన్నారు.

**అగ్నిప్రమాద బాధితులకు ఉపకరణాల పంపిణీ...**

ఇదే చినశంకర్లపూడిలో ఇదే ఆగష్టు 1 వ తేదీ తెల్లవారు జామున జరిగిన విద్యుత్ఘాతం కారణంగా మంటలు చెలరేగి బుర్రి మరిడమ్మ, మానూరి రాజబాబు, ముతకల నాగేశ్వరరావు, పిరాటి అచ్చారావు, పిరాటి అప్పారావు, పులగపూరి సత్యనారాయణ ఇళ్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. దీంతో ఆయా కుటుంబీకులు నిరాశ్రయులు అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే తక్షణమే అక్కడికి వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. బాధిత కుటుంబాలకు బియ్యం, కూరగాయలు, కిరాణా, వంట సామాగ్రి, టార్పాలిన్ బరకాలను పంపిణీ చేయడంతో తోపాటు నగదు సహాయాన్ని కూడా అందచేశారు. ఆ తర్వాత మళ్లీ ఈ రోజు ఈ గ్రామాన్ని సందర్శించి బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో వంట సామాగ్రిని కూడా అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసి బాధితులకు స్మార్ట్ రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్కులు వంటి అవసరమైన పత్రాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కూటమి శ్రేణులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరక్షరాస్యుల్ని 100 గంటల్లో అక్షరాస్యులు చేయాలి

**శంఖవరం ఎంపీడీవో లక్ష్మీరెడ్డి**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నిరక్షరాస్యులు అందరినీ 100 గంటల్లో అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని, విద్యలేని 15 ఏళ్ళు, ఆపై బడిన వయోజనులకు అక్షర సాధికారత కల్పించాలని శంఖవరం ఎంపీడీవో. ఎలక్ష్మీరెడ్డి పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం ప్రారంభించిన కేంద్ర ప్రాయోజిత పథకమైన ఉల్లాస్ (అండర్‌స్టాండింగ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) అక్షర ఆంధ్ర సాహిత్యంపై కాకినాడ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ – వయోజన విద్యా విభాగం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం ఎంపీడీవో కార్యాలయంలో 100 మంది, మండల వెలుగు కార్యాలయంలో మరో 100 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయులకు మండల స్థాయి రెండో (ఏటి) దఫా శిక్షణను శనివారం నిర్వహించారు. 15 ఏళ్లు పైబడిన అధికారిక పాఠశాల విద్యను పొందని పెద్దలు, స్త్రీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి హామీ పథకం కూలీలు, వెనుకబడిన వర్గాల నిరక్షరాస్యులైన పెద్దలకు అక్షరాస్యత, ప్రాథమిక విద్యను అందించడం, తద్వారా వారు సమాజంలో చురుగ్గా పాల్గొనడానికి, దేశాభివృద్ధికి తోడ్పడేలా సాధికారత కల్పించడం, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 లక్ష్యాలకు అనుగుణంగా అమలు చేస్తున్న ఈ పథకం శిక్షణలో 200 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయులకు ఎంపీడీవో లక్ష్మీరెడ్డి, ఎపిఓ. ఎన్.వి.వి.ఎస్. శ్రీనివాసరావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పలు అంశాలను వివరించారు. ఎంపీడీవో లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ రోజూ సాయంత్రం రెండు గంటల చొప్పున మొత్తం 100 గంటల్లో అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలి అన్నారు. తొలి 15 గంటలూ దృశ్య, శ్రవణ మాధ్యమంలోనూ, మరో 40 గంటలు నేరుగా భోధిస్తూ విద్యను అందించా, మిగతా 45 గంటలూ సాధన చేయించాలని సూచించారు. ఈ విధానంలో 200 మంది ఐచ్ఛిక బోధకులూ ఒక్కరూ 10 మందికి చొప్పున బోధిస్తూ తొలి దశలో మండలం మొత్తం మీద 2,000 మందిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలన్నారు. 20 ఏళ్ళ క్రితం ఈ పథకం అనియత విద్య, అక్షర గోదావరి పేర్లతో ఉండేదని, ప్రస్తుతం ఉల్లాస్ పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్నది అన్నారు. ప్రతీ ఒక్క నిరక్షరాస్యులూ కనీసం అక్షరాలను రాయడం, చదవడం, సంతకాలు పెట్టడం, బ్యాంకు లావాదేవీలు పత్రాలు రాయడం, ఏటీఎం లో నగదు తీసుకోడం, మొబైల్ వాడకం, ఓటీపీలు చెప్పడం వంటి ప్రాథమిక విషయాల్లోనైనా పూర్తి అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద ఉపాధ్యాయులు కృషి చేయాలని లక్ష్మీరెడ్డి పిలుపును ఇచ్చారు. అనంతరం ఎపిఓ. ఎన్.వి.వి.ఎస్. శ్రీనివాసరావు బాలల హక్కులు, బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలన, వివాహ వయస్సు, బ్యాంకు ప్రాథమిక లావాదేవీల నిర్వహణ, కాలమానాలు, లీపు సంవత్సరం వంటి పలు సామాజిక అంశాలను దృశ్య, శ్రవణ మాధ్యమంలో వివరించారు. అక్షరాస్యతను పెంచాలని, పాఠశాల విద్యకు దూరమైన పెద్దలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని, అందరినీ జీవితకాల అభ్యసాన్ని ప్రోత్సహించాలని, వీరంతా విద్యా పరంగా సమాజంలో అంతర్భాగంగా మారడానికి, దేశాభివృద్ధికి దోహద పడేలా వయోజనులకు అక్షర సాధికారత కల్పించాలని బోధకులు వివరించారు. రోజూ సాయంత్రం అంగన్‌వాడీ, సామాజిక భవనాలు, నిరక్షరాస్యులు అందరికీ ఆమోదయోగ్యమైన రచ్చబండలు, ఇండ్ల వద్ద తరగతులను నిర్వహించాలని మిగతా శిక్షకులు సూచించారు. సభారంభంలో "నేను నా చుట్టూ ఉన్న అందరు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయుటకు స్వచ్ఛందంగా కృషి చేస్తానని, వారి జీవన అభివృద్ధికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయుచున్నానని అక్షర ఆంధ్ర – ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం. వినకోటి శ్రీనివాస్, సిసిలు అల్లూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో నూతనంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

**వైసీపీ నేత యరమాటి వెంకన్నబాబు**

**2003 ఓటర్ల జాబితా ప్రాతిపదికన కొత్త ఓటర్ల జాబితా తయారు... రాజేశ్వరరావు**

**రాజకీయ పార్టీ ప్రతినిధులతో తహసిల్దార్ సమీక్ష సమావేశం...**



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2003 ఆధారంగా కొత్త ఓటర్ లిస్టు తయారు చేయడం జరుగుతుందని మండపేట తహసిల్దార్ మరియు నియోజకవర్గ (48) సహాయ ఓటర్ నమోదు అధికారి పి. తేజేశ్వరరావు అన్నారు. గుర్తింపు పొందిన అన్ని జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండపేట తాహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తేజేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన క్లెయిమ్స్ స్టేటస్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్ ప్రపోజల్స్, బూత్ లెవెల్ ఏజెంట్లు నియామకం మరియు 2003 ఓటర్ జాబితా ఇంటెన్సివ్ రివిజన్ ప్రాతిపదికన తీసుకుని కొత్త ఓటర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి 2003 జాబితాను అనుసరించి ఎనగ్జర్ – సి ద్వారా నోటీసులు ఇవ్వడం జరుగుతుందని తిరిగి వాటిని బిఎల్ఓ ల ద్వారా పరిశీలించి కొత్త ఓటర్ లిస్టులో చేర్చడం జరుగుతుందని దాని ద్వారా పరిపూర్ణ ఓటర్ లిస్ట్ తయారవ్వడానికి ఆస్కారం ఉంటుంది కనుక ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు తయారుచేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ లో 1500 నుంచి 1200 ఓట్లకు తగ్గించడం జరిగిందని వాటి ఆధారంగా నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న 223 బూత్ లకు గాను 239 బూత్ లుగా పెరిగాయన్నారు. పెరిగిన 16 బూత్ లలో మండపేట రూరల్ 6, మున్సిపాలిటీ 6, రాయవరం 1, కపిలేశ్వరపురం 3 గా గుర్తించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల నుంచి సలహాలు సూచనలులో భాగంగా వైయస్ఆర్సిపి నియోజకవర్గం ఐ టి వింగ్ అధ్యక్షులు యరమాటి వెంకన్నబాబు మాట్లాడుతూ మండపేట పట్టణంలో పెద్ద కాలువ నుంచి రాజారత్న థియేటర్ రోడ్డు ఏరియా వరకు ఒక పోలింగ్ కేంద్రం కూడా లేకపోవడం వల్ల ఆ ప్రాంతానికి చెందిన ఓటర్లు ఓటు వేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి వెంకన్నబాబు తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు ఎం.టి.రాజు, నాళం పి. ప్రకాష్, మునిసిపల్ టి.పి.ఓ. కడియాల శ్రీ రమ్య, ఎన్నికల ఆపరేటర్ ఎం.నిఖిత నీలిమ, రాయవరం రీ సర్వే డి.టి. కుమారి, ఐ. సంధ్య, మండపేట ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పి.ఎ.మెహర్ బాబా, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ 20 మూడు చక్రాల ట్రై సైకిల్ లు దివ్యాంగులకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ప్రతి దివ్యాంగుడు ని పేరుపేరునా పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులకు 100 సైకిళ్లు పంపిణీ చేయాలని ఈరోజు 20 మంది దివ్యాంగులకు అందజేశామని మిగతా వాటిని అంచలంచలుగా వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే పెన్షన్లన్నీ పెంచడం జరిగిందని గత ప్రభుత్వ ఫేక్ సర్టిఫికెట్లతో వికలాంగ పెన్షన్ తీసుకుంటున్న వారిని తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని కానీ అర్హులైన వారికి కూడా నష్టం జరుగుతుందని ఈ నెల వరకు నోటీసు ఇచ్చిన వారందరికీ పెన్షన్లు అందజేసి తరువాత అనర్హులను తొలగించే చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జీను మణిబాబు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, నీలం శ్రీను, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, పిలా మహేష్, రాయి సాయి, బద్ది సురేష్, కుంచే తాతాజీ, సాంబత్తుల చంద్రశేఖర్, నండ్ల చిరంజీవి, గెద్దాడ సత్యవేణి, వల్లెపు అన్నవరం, అప్పన వీరబాబు, దివ్యాంగుల నాయకులు అప్పన్న పెద కాపు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ర్యాంకర్ని అభినందించిన జ్యోతుల శ్రీనివాసు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నీట్ ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 1,061 ర్యాంకును సాధించి మచిలీపట్నం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబిఎస్ కోర్సులో చేరిన జ్యోతుల సాయిరామ్ ను కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడకి చెందిన జ్యోతుల సీతారాంబాబు, గంగ దంపతుల కుమారుడైన సాయిరామ్ ఇంటికి జ్యోతుల శ్రీనివాస్, జ్యోతుల కుటుంబ పెద్దలు, గ్రామ పెద్దలు శనివారం చేరుకుని గ్రామ ప్రజల తరఫున జ్యోతుల సాయిరామ్ ను ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సాయి ప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ జ్యోతుల సాయిరామ్ ను సత్కరించడం ఒక బాధ్యత అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి డాక్టరేట్ సంపాదించి మన సమాజానికి వైద్య సేవలను అందించి, తల్లి దండ్రులకు, కుటుంబానికి, జన్మభూమికి మంచి పేరు ప్రఖ్యాతులను తేవాలని సాయిరామ్ కి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు సహకార సంఘం మాజీ చైర్మన్ జ్యోతుల భీముడు, గొపాలబాబా ఆశ్రమం ఆర్గనైజర్ జ్యోతుల రామకృష్ణ, ధర్మవరం సహకార సంఘం చైర్మన్ దాసం శేషారావు, దుర్గాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ శాఖ నాగేశ్వరరావు టనాగుఊ, మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, దాసం కామరాజు, కాపారపు వెంకటరమణ, మేడిబోయిన సత్యనారాయణ, జ్యోతుల గోపి,కోలా శివ,జ్యోతుల శివ,జ్యోతుల సాంబమూర్తి, యర్రంశెట్టి రామ ప్రసాద్, జ్యోతుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై న్యాయ అవగాహన సదస్సు



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** తల్లిదండ్రులు తమ పిల్లలకు పెళ్లి వయసు రాకుండా పిల్లలకు పెళ్లి చేయడం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటారని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె నాగలక్ష్మి అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీ వడ్రేపు జోగమ్మ సంస్కృత భేద కళాశాలలో బాల్యవివాహాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కే నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర మరియు జిల్లా న్యాయాధికార సేవా సంస్థల ఆదేశాలు మేరకు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించమని తెలిపారు. పెళ్లి వయసు రాకుండా పిల్లలకు పెళ్లి చేయడం వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరిపితే వెంటనే పోలీసు వారికి లేదా శిశు సంక్షేమ శాఖ అధికారికి, మండల న్యాయ సేవాధికారి సంస్థలకు తెలపాలన్నారు. బాలికలపై లైంగిక వేధింపులు నివారణ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది టి రమణమూర్తి, పి భారతి, న్యాయవాది రఘురాం సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

ఆదివారం 31 ఆగస్టు 2025
www.viswamvoice.com






# నా ఇంటిని ఆక్రమించిన కొడుకును ఖాళీ చేయించండి

**నా పెద్ద కొడుకు నుండి ప్రాణహాని ఉంది..నాకు రక్షణ కల్పించండి**

**తల్లిదండ్రుల ఆవేదన**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** తల్లిదండ్రులు వద్దు వారి సంపాదించిన ఆస్తి పాస్తులే మాకు ముద్దు అంటూ.. కన్నతల్లిదండ్రులను రోడ్డున పడేసిన ఉదంతం రాజమహేంద్రవరంలో స్థానిక సీతంపేటలో చోటు చేసుకుంది.ఈ సందర్భంగా మీడియాను ఆశ్రయించిన జుత్తుగ అప్పన్న తెలిపిన వివరాల ప్రకారం జుత్తుగా అప్పన్న జుత్తుగా సత్యవతి మాకు ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు సంతానం ఉన్నారని, వారందరికీ వివాహాలు, ఇత్యాది శుభకార్యాలు కూడా పూర్తిచేశామని పేర్కొన్నారు.నేను 2006వ సంవత్సరం లో సీతంపేట నందు 72గజాల స్థలాన్ని సుమారు రూ.5లక్షలకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 2010 సమయంలో జింటు భవంతిని నిర్మించి పెద్దకొడుకు జుత్తుగ శ్రీనుకు పై రెండవ అంతస్తులో నివాసం ఉండగా మొదటి అంతస్తులో తాము నివాసం ఉంటున్నామని గ్రౌండ్ ఫ్లోర్ నందు పెద్దకొడుకు వ్యాపారం నిమిత్తం వాడుకుంటున్నాడని, చిన్న కొడుకు భార్య పిల్లలతో వేరేచోట అద్దెకు ఉంటున్నా డని పేర్కొన్నారు.స్థలం మరియు ఇంటిని నిర్మాణం చేసే సమయంలో నా తల్లిదండ్రుల వద్ద నుండి నా కుమారులు కుమార్తెల వద్ద నుండి ఏ ఒక్క రూపాయి ఆర్థిక సహాయం పొందలేదని,నా కష్టార్జితం తో స్థలం కొని ఇంటి నిర్మాణం చేపట్టానన్నారు. మా దంపతులకు సుమారు 70 సంవత్సరాలు పైబడి ఉండడం కారణంగా కుటుంబాన్ని పోషించుకునే సత్తువలేక కొడుకుల పై ఆధారపడి జీవించే పరిస్థితి రావడంతో ఇద్దరు కుమారులపై ఆధార పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ఆరోగ్యం కూడా రోజురోజుకు క్షీణిస్తుందని, ఒకపక్క మందుల ఖర్చు కూడా వేలాది రూపాయలు ఖర్చు కావడంతో పెద్దల సమక్షం లో ఇద్దరి కొడుకుల నుండి నెలకు 6వేలు చొప్పున మాకు ఇవ్వాలని, మా తదనంతరం ఇంటిని వారికే రాస్తామని చెప్పినప్పటికి మమ్మల్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.ఈ విషయాన్ని పోలీసులు, కోర్టు,సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని వారు కూడా పలుమార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని అయినప్పటికీ పెద్దకుమారుడు తీరు మార్చుకోలేదన్నారు.తనపై ఘర్షణకు దిగుతూ దాడికి పాల్పడిన సంఘటనలు అనేకం కొట్టిన లేనిపోని కేసులు పెడుతూ, మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. ఒకపక్క ఆకలి కేకలు, మరోపక్క వారి వారి పెళ్లిళ్లకు, ఇతరత్రా ఖర్చులకు చేసిన అప్పులు ఇబ్బడి ముప్పడిగా పెరిగిపోయాయని మరో దారి లేక నేను నిర్మించిన ఇంటిని అమ్మి వేయగలచానని పేర్కొన్నారు.ఈ నిర్ణయం పై నా పెద్ద కుమారుడు జుత్తుగా శ్రీను అడ్డుపడుతున్నాడన్నారు. సదరు విషయాన్ని కోర్టు, రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వారు నా డాక్యుమెంట్లను అన్నింటిని పరిశీలించి ఇంటిపై పూర్తి అధికారాలు మీకే ఉన్నాయని ఇంటిని మీరు అమ్ముకోవచ్చని సూచించారన్నారు. చేసేదేమీ లేక నాపై పోలీసు కేసులు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాడని న్యాయం నా వైపు ఉండటంవల్ల పోలీసులు కూడా ఈ విషయాన్ని మీరు మీ తల్లిదండ్రుల సమక్షంలో తేల్చుకోండని చెప్పినప్పటికీ మాపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. మాకు నా పెద్దకొడుకు కోడలు వద్ద నుండి ప్రాణహాని ఉందని, దయచేసి పోలీస్, అధికారులు, పెద్దలు నా ఇంటిని ఆక్రమించిన నా పెద్ద కొడుకును కాళీ చేయించి నా ఇంటిని నాకు అప్పగించి తగు న్యాయం చేయాలని వేడుకున్నారు. దీనిపై సోమవారం స్పందనలో ఎస్పీ, కలెక్టర్ ల దృష్టికి తీసుకువెళ్తానన్నా రు.ఆయన వెంట చిన్నకుమారుడు, కుమార్తెలు ఉన్నారు.

## చదువుతో పాటు స్పోర్ట్స్ పై దృష్టి పెట్టాలి

**గురువులను గౌరవించండి**

**చెల్లుబోయిన సూర్య నారాయణ మూర్తి**

**ఎస్.కె.వి.టిలో ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలు,పలువురికి సత్కారాలు..**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించి రాణించాలని విటి కళాశాల పూర్వ విద్యార్థి, వాకర్స్ యోగ సంక్షేమ సంఘం నాయకుడు చెల్లుబోయిన సూర్య నారాయణ మూర్తి సూచించారు. స్థానిక విటి డిగ్రీ కాలేజీలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్బంగా పలువురు క్రీడాకారులను సత్కరించారు.సభలో పాల్గొన్న చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వరకు విటి కళాశాలలో చదివానని, ఆరోజుల్లో విటి కాలేజీలో సీటు రావడం,చదవడం అంటే ప్రెస్టీజ్ గా ఉండేదని గుర్తుచేసుకున్నారు. ఆనాడు చదువు చెప్పిన గురువులను ఎప్పటికీ మరిచిపోలేమని ఆయన అన్నారు.ఓ.ఎన్.జి.సిలో ఉద్యోగిగా విజయవంతంగా రాణించానంటే,ఎన్నో దేశాలు తిరిగానంటే, అందుకు గురువులు కారణమని అన్నారు. ఇప్పుడు గురువులు అందుబాటులో లేకపోయినా గూగుల్ లో అన్ని విషయాలు తెలుస్తున్నందున అన్నింటినీ వినియోగించుకుని అభివృద్ధిలోకి రావాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వీటి కళాశాల ప్రిన్సిపాల్ తిరుపునయ్య, లెక్చరర్ డా. పీవీబీ సంజీవరావు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీతానగరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎవికె చైతన్య ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల పిహెచ్సి పరిధిలో వైద్యాధికారి ఏవీకే చైతన్య ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే జరిగింది. మండలంలోని చినకొండేపూడి, పెదకొండేపూడి,చీపురుపల్లి,అచ్చియ్యపాలెం, నాగంపల్లి గ్రామాలలో ఫీవర్ సర్వే జరిగింది. వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళి జ్వర బాధితులకు రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈగల వాడకుండా వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని,కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఏ. వి. కే.చైతన్య, సూపర్వైజర్ కె. సుధాకర్ రావు, ఎంపీహెచ్వో ఎన్ వి ఆర్ కిషోర్, ఎన్. వెంకట్రావు, ఎస్ నగేష్ బాబు, కె.శారద, రామ తులసి, టి. రోజా మణి,ఎస్. సత్యవతి, ఆశాలు సిహెచ్ రామ సీత, వివి కుమారి, ఎం జ్యోతి, కుమారి పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను కలిసిన పెందుర్తి అభిరామ్



**విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్య,ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను విశాఖపట్నం పర్యటన సందర్భంగా రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు

## జయరోహన్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ వాడకంపై అవగాహన




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల మహిళా సమైక్య కార్యాలయం నందు మహిళలకు గ్యాస్ వాడకంపై జయరోహన్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ సేఫ్టీ క్లినిక్ ప్రోగ్రాంలో ప్రొప్రైటర్ పెందుర్తి దేవదాసు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెందుర్తి దేవదాసు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల వాడకంలో భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్యాస్ సిలిండర్ల వాడకం ఎక్కువ ఉందని ఏ ఇంట్లో చూసినా గ్యాస్ సిలిండర్ ఉందని అయితే కొన్నిసార్లు వంట చేస్తున్న సమయంలో మంటలు వచ్చినప్పుడు ఏ విధంగా జాగ్రత్త తీసుకోవాలో మహిళలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో సిలిండర్ సీల్ సరిగ్గా ఉందో లేదో చెక్? చేసుకోవాలని,సిలిండర్?ను ఎప్పుడూ వెంటిలేషన్ ఉన్న ప్రాంతంలోనే ఉంచాలని మీకు సిలిండర్?ను సరిగా అమర్చటం రాకుంటే సర్వీస్? మ్యాన్ లేదా డెలివరీ పర్సన్? సహాయం తీసుకుంటే మంచిదని అన్నారు. సిలిండర్?కు సమీపంలో పేలుడుకు కారణమయ్యే కిరోసిన్, డీజిల్,పెట్రోల్ లాంటి ఫ్యూయల్స్? లేకుండా చూసుకోవాలని,వంట అయిపోయిన వెంటనే గ్యాస్ సరఫరాను ఆఫ్? చేయాలని దీంతోపాటు బయటకు వెళ్తున్నప్పుడు,రాత్రి పడుకునే ముందు గ్యాస్ ఆఫ్? చేశామో లేదో ఓసారి చెక్? చేసుకుంటే మంచిదని,పిల్లలను ఎప్పుడూ వంటగదికి గ్యాస్ సిలిండర్?కు దూరంగా ఉండేలా చూసుకోవాలని,ఒకవేళ ప్రమాదవశాత్తూ గ్యాస్ లీక్? అయినట్లయితే కిటికీలను తెరచి,ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసేయాలని సప్లయర్ ను లేదా ఎమర్జెన్సీ సర్వీసులను సంప్రదించాలని అన్నారు. మరిన్ని సేవలను పొందేందుకు జయరోహన్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారిని సంప్రదించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, జయరోహన్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ రఘు,గ్యాస్ సిబ్బంది,పలువురు మహిళలు పాల్గొన్నారు.

## తెలుగు మానవహారం

**- తెలుగు భాష ముద్దు పరభాష వద్దు**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొ ని తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా తెలుగు సారస్వత పరిషత్ కళా గౌతమి ఆధ్వర్యంలో తెలుగు మాటల పండగ చివరి రోజు కార్యక్రమం లో భాగంగా సంహిత డిగ్రీ కళాశాల విద్యార్థులతో తెలుగు మానవహారం తాటితోటి జంక్షన్లో నిర్వహించారు.తెలుగు వెలగాలి, తెలుగు భాష ముద్దు పరభాష వద్దు, గిడుగు వర్ధిల్లాలి అంటూ నినాదాలు ఇస్తూ మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీత అలాపన తో ఈ కార్యక్రమం అంతా అద్యంతం ఉరకలేసి,ఉత్సవాల మధ్య జరిగింది.ఈ సందర్భంగా తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షులు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ , తెలుగు వారందరూ గిడుకు బుణపడి ఉన్నారని, వ్యవహారిక భాషకు ఆయన చేసిన పోరాటం అసమాన్యమైనదని ఆమె అన్నారు.సంహిత కళాశాల ప్రిన్సిపాల్ తోట రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తెలుగు భాష పట్ల మమకారం చూపినప్పుడే భాష పదికాలాలపాటు నిలబలుతుందని అన్నారు. దేశి రెడ్డి బలరామ నాయుడు మాట్లాడుతూ, మాతృభాష పై ప్రతి ఒక్కరు పట్టు సాధించి వాళ్ళ జీవితాల్ని సుగమనం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు డాక్టర్ పి వి బి సంజీవరావు,దీక్షితుల సుబ్రమణ్యం,జయరాజ్, ఆచంట చంద్రశేఖర్ లకు ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని దారపు నాగిరెడ్డి పర్యవేక్షించగా,చర్ల సీతా రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ప్రధాన భూమిక..

**అందరికీ క్రీడలే ప్రధాన సాధనం**

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి తిరుపణ్యం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మానసిక ఉల్లాసాన్ని, మనోవికాసాన్నికి,క్రీడలు ప్రధాన భూమిక వహిస్తుందని,ఎస్కేవిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి తిరుపణ్యం అన్నారు. జాతీయ క్రీడ దినోత్సవం మరియు భాష దినోత్సవ సందర్భంగా ఎస్ కే వి టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమావేశం జరిగింది. సమావేశంలో సుంకర నాగేంద్రకిషోర్,విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో గెలుపు ఓటమితో, ముడిపడి ఉంటుందని, జీవితాన్ని గెలిచిన వారే విజేతలు అవుతారని, అందుకు క్రీడలే ప్రధాన సాధనమని పేర్కొన్నారు. సిరా గంగాధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటీతత్వాని అలవర్చు కోవాలని,మానసిక ఎదుగుదలకు, క్రీడలు దోహదపడతాయని తెలిపారు.తెలుగు శాఖాధిపతి డాక్టర్ పివిపి సంజీవరావు మాట్లాడుతూ వ్యవహారిక భాష గిడుగు చేసినటువంటి కృషి మరువలేనిది తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన సూర్య నారాయణమూర్తి, కేలం శ్రీనివాసరావు,ఎస్ అనిల్ కుమార్,జి శరత్ బాబు,డాక్టర్ వై స్వర్ణశ్రీ,పిఏ కిషోర్ బాబు,క్రీడ విద్యార్థులు,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై న్యాయ అవగాహన సదస్సు



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** తల్లిదండ్రులు తమ పిల్లలకు పెళ్లి వయసు రాకుండా పిల్లలకు పెళ్లి చేయడం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటారని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె నాగలక్ష్మి అన్నా రు. శనివారం కొవ్వూరు పట్టణం లోని శ్రీ వద్రేవు జోగమ్మ సంస్కృత భేద కళాశాలలో బాల్యవివాహాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కే నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర మరియు జిల్లా న్యాయాధికార సేవా సంస్థల ఆదేశాలు మేరకు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించమని తెలిపారు. పెళ్లి వయసు రాకుండా పిల్లలకు పెళ్లి చేయడం వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరిపితే వెంటనే పోలీసు వారికి లేదా శిశు సంక్షేమ శాఖ అధికారికి, మండల న్యాయ సేవాధికారి సంస్థలకు తెలపాలన్నారు. బాలికలపై లైంగిక వేధింపులు నివారణ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది టి రమణమూర్తి, పి భారతి, న్యాయవాది రఘురాం సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ప్రధాన భూమిక..

**అందరికీ క్రీడలే ప్రధాన సాధనం**

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి తిరుపణ్యం**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మానసిక ఉల్లాసాన్ని, మనోవికాసాన్నికి,క్రీడలు ప్రధాన భూమిక వహిస్తుందని,ఎస్కేవిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి తిరుపణ్యం అన్నారు. జాతీయ క్రీడ దినోత్సవం మరియు భాష దినోత్సవ సందర్భంగా ఎస్ కే వి టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమావేశం జరిగింది. సమావేశంలో సుంకర నాగేంద్రకిషోర్,విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో గెలుపు ఓటమితో, ముడిపడి ఉంటుందని, జీవితాన్ని గెలిచిన వారే విజేతలు అవుతారని, అందుకు క్రీడలే ప్రధాన సాధనమని పేర్కొన్నారు. సిరా గంగాధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటీతత్వాని అలవర్చు కోవాలని,మానసిక ఎదుగుదలకు,క్రీడలు దోహదపడతాయని తెలిపారు.తెలుగు శాఖాధిపతి డాక్టర్ పివిపి సంజీవరావు మాట్లాడుతూ వ్యవహారిక భాష గిడుగు చేసినటువంటి కృషి మరువలేనిది తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన సూర్య నారాయణమూర్తి, కేలం శ్రీనివాసరావు,ఎస్ అనిల్ కుమార్,జి శరత్ బాబు,డాక్టర్ వై స్వర్ణశ్రీ,పిఏ కిషోర్ బాబు,క్రీడ విద్యార్థులు,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత,రక్షణపై అవగాహన

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల,రాజమండ్రి నుండి 150 ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు మహిళల భద్రత,రక్షణ మరియు సమగ్రతపై అవగాహన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఐ.ఎం.ఏ హాల్ వెంకటేశ్వర నగర్ లో ఏపి స్టేట్ మహిళా మరియు బాలల సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళ కమీషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ , సభ్యురాలు జయశ్రీ రెడ్డి, అడిషనల్ ఎస్పీ ఏం బి ఎం మురళీ కృష్ణ, డీఎస్పీ భవ్య కిషోర్,సి.ఐ మంగాదేవి మరియు మరికొన్ని ప్రముఖులు మహిళలు మరియు పిల్లల భద్రతపై తమ విలువైన సూచనలు ఇచ్చారు.

## మునికూడలి దేవాన్స్ ఘాట్ వద్ద మాత్రమే నిమర్జనం చేయాలి - తాసిల్దార్ శ్రీనివాస్




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండల ప్రజలు చవితి ఉత్సవాల అనంతరం ఊరేగింపుగా తీసుకుని వెళ్లి గణనాథుని విగ్రహాలను మునికూడలి దేవాన్స్ ఘాట్ వద్ద మాత్రమే నిమర్జనం చేయాలని మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు రెవెన్యూ,పోలీస్ అధికారులకు వినాయక చవితి ఉత్సవాల కమిటీల వారు సహకరించాలని అన్నారు. గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తున్నందున విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎదురవుతాయనే ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తాసిల్దార్ అన్నారు. ఈ నేపథ్యంలోనే సీతానగరం మండల ప్రజలకు,ప్రభుత్వ ఉద్యోగులకు నాయకులకు వినాయక చవితి శుభాకాంక్షలు తాసిల్దారు శ్రీనివాస్ తెలియజేశారు.

## డ్వాక్రా సంఘాలకు సేవలందించుటలో మండల వివో ఏలు చురుకుగా పాల్గొనాలి

**ఏపీఎం మహమ్మద్ జిలాని**



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల సమైక్య కార్యాలయం నందు సర్ఫ్ అధికారి సీఈఓ శ్రీరాముల నాయుడు ఆదేశాల మేరకు మండల వివోఏలకు రివ్యూ మరియు శిక్షణను ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీఎం మహమ్మద్ జిలాని విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎం మహమ్మద్ జిలాని మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చాలని మండల వివోఏలకు తెలియజేయడం జరిగిందని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా లోన్స్ ఇప్పించడం,ఆర్థిక సంబంధిత లోన్స్ మరియు పెట్టుబడి లోన్స్ బ్యాంకుల ద్వారా వచ్చే లాగున చూడటం,మహిళా సంఘాల మీటింగ్స్ నిర్వహణ పుస్తకాల రికార్డులను తప్పనిసరిగా నమోదు చేయడం,ప్రతి నెల గ్రామ సంఘాల ద్వారా మీటింగ్స్ నిర్వహణ తప్పనిసరిగా జరిగేటట్టుగా చూడడం వివోఏ ల బాధ్యత అని తెలియజేయడం జరిగిందని అన్నారు. వివోఏ ల పనితీరును రాష్ట్ర,జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక బృందాలుగా తనిఖీలను నిర్వహిస్తారని అన్నారు. కనుక మండల వివోఏలు ప్రజలకు సేవలు అందించుటలో చురుకుగా పాల్గొనాలని తెలియజేయడం జరిగిందని ఏపిఎం జిలానీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య ప్రెసిడెంట్ కందిగట్ల అరుణ కుమారి, మండల సీసీలు ధారా లక్ష్మి,పి వెంకటలక్ష్మి, సిహెచ్ హరిబాబు,మండల వ్యాప్తంగా ఉన్న వివోఏలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కూలిందంటూ బురద రాజకీయాలు సిగ్గుచేటు

### ఎల్లంపల్లి సీఎం పర్యటనపై బీఆర్ఎస్ నేత హరీష్ రెడ్డి విమర్శలు



**గోదావరిఖని :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటన వెనుక దుర్దేశమైన కుట్ర దాగి ఉందని రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల తదితర జిల్లాల్లో వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు, ముఖ్యమంత్రి వీరి సమస్యలను పరిష్కరించకుండా ఎల్లంపల్లికి రావడం వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్ర ఉందని వారు ఆరోపించారు.వరద బాధితులను పరామర్శించాల్సిన ముఖ్యమంత్రి, ఇక్కడికి వచ్చి గోదావరికి హారతి పెట్టి, మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావుపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇది బురద రాజకీయాలకు తార్కాణం" అని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో గోదావరి సజీవనది ఉండేదని.. ఇప్పుడు ఓ ఎడారిలా తయారిందని ఆవేదన వ్యక్తం చేశారుమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎల్లంపల్లి ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. గోదావరి 365 రోజులు నీటితో నిండిపోయిందని..కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో నది ఎడారిలా మారి, రైతులు నీటి కోసం అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రుణమాఫీ 40 శాతం మాత్రమే అమలు జరిగిందని.. రైతు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో భూగర్భజలాలు పెరిగి మూడు పంటలు పండించే స్థితి ఏర్పడిందని.. రైతుల అకౌంట్లలో సమయానికి డబ్బులు జమ అయ్యేవని అన్నారు. కానీ ఇప్పుడు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల దారిలో నెట్టబడుతున్నారనీ అన్నారు. "కాళేశ్వరం కూలిపోతుంది, మరమ్మత్తులు చేయలేమని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటని.. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు తరలిస్తానని ఆయన చెప్పడం తెలంగాణను మోసం చేయడమే అని అన్నారు. సీఎం పదవిలో ఉండి చిల్లర భాష వాడటం తగదని. కేసీఆర్ గురించి తక్కువగా మాట్లాడితే ఊరుకోబోము" అని హెచ్చరించారు. కాళేశ్వరం వ్యయం 85 వేల కోట్లు మాత్రమే. లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు అజ్ఞానంనకు నిదర్శనం అని అన్నారు. వరదలు, రైతుల ఆత్మహత్యలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్ష చేయకుండా కేసీఆర్‌ను తిట్టడమే ఆయన పని అయింది" అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు హెలికాప్టర్ పిచ్చి పట్టిందని.. తుమ్మినా దగ్గిన హెలికాప్టర్లలో తిరుగుతూ.. ప్రారంభోత్స వాలకు తిరగడమే పనిగా పెట్టుకున్నారు.వరద బాధితులను పరామర్శించిన దాఖలాలు లేవు. రైతుల సమస్యలు, ప్రజల కష్టాలు వారికి కనబడవు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై అవాకులు చేవా కులు మానుకోవాలని.. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రైతాంగం కాంగ్రెస్‌కు తగిన పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి సాగునీరు?తాగునీరు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి, రైతుల సంక్షేమాన్ని పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర ప్రవర్తనను మానుకొని, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తధ్యమని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను- జహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పరుశ స్వాతి, మేకల రామస్వామి, బోట్ల పోషం, అల్లి గణేష్, పొన్నం రాజయ్య, కొండ సురేష్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, ములుగురి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత..ఆందోళన
# అసెంబ్లీ ముట్టడి.. అరెస్ట్.. ఉద్రిక్తత



**హైదరాబాద్ :** లంగాణలో యూరియా రాజకీయం మరింత రాజుకుంది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభమైన రోజునే అధికార ప్రతిపక్షాల మధ్య వాతావరణం హీటెక్కింది. తొలిరోజు అసెంబ్లీ సమావేశం ముగిసిన తర్వాత నేతలంతా వ్యవసాయ కమిషనర్ వద్దకు వెళ్లారు. అక్కడ కమిషనర్‌తో మాట్లాడారు. యూరియా కొరతతీర్చాలని వినతి పత్రం ఇచ్చారు. ఎప్పటి లోపు యూరియా కొరత తీరుస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో మాట్లాడి స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. అప్పటి వరకు కమిషన్ కార్యాలయంలోనే ఉంటామి స్పష్టం చేశారు. కమిషనర్‌కు కాసేపు సమయం ఇచ్చారు. అయినా వారి నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో కార్యాలయం ఎదుటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలంతా బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. గణపతి బప్పా మోరియా... రైతులకు కావాలి యూరియా అంటూ నినదించారు. పోలీసులు రంగప్రవేశం చేసి హరీష్‌రావు, కేటీఆర్ సహా ఇతర నేతలతో చర్చించారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. పోలీసుల మాటలను గులాబీ నేతలు లెక్క చేయలేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదుల చేయడం ఆపలేదు. దీంతో వారిని అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు యత్నించారు. వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ నేతలను బలవంతంగా తరలించేందుకు పోలీసుల చేసిన ప్రయత్నం ఉద్రిక్తతకు దారి తీసింది. అయినా సరే అతికష్టమ్మీద వారిని వాహనాల్లోకి ఎక్కించి తరలించారు. వ్యవసాయ కమిషన్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ నేతలను తరలిస్తున్న టైంలో సచివాలయం వద్దకు వచ్చేసరికి వారి వాహనం ఆగిపోయింది. వెంటనే హరీష్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు వాహనాలు దిగిపోయారు. పక్కనే ఉన్న సచివాలయ ముట్టడికి వెళ్లారు. ప్రధాన కార్యదర్శిని కలిసేందుకు యత్నించారు. సచివాలయం భద్రతా సిబ్బంది వారిని లోపలికి పంపించేందుకు నిరాకరించారు. మళ్లీ అక్కడకు వచ్చిన పోలీసులు వారిని తరలించేందుకు యత్నించారు. అక్కడ కూడా కాసేపు ఉద్రిక్తత నెలకొంది. మొత్తానికి అక్కడ కూడా అతి కష్టమ్మీద నేతలను మరోసారి అదుపులోకి తీసుకొని తెలంగాణ భవన్‌కు తరలించారు. ఇలా హైడ్రామా మధ్య బీఆర్ఎస్ నేతల యూరియా ధర్నా సాగింది. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కారణమని ఆరోపిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు హరీష్‌రావు, కేటీర్. ముందస్తు ప్రణాళిక లేకపోవడంతోనే ఇలాంటి సమస్య వచ్చిందని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా, రైతుల సమస్యలు తప్ప అన్నింటిపై చర్చిస్తోందని ఆరోపించారు. అందుకే ఈ కాంగ్రెస్ పాలన వద్దురా అని ప్రజలు అంటున్నారని అభిప్రాయపడుతున్నారు.ఃఖీ నేతల యూరియా ఆందోళన కార్యక్రమం కపట నాటకమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు.యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వమా? లేక కేంద్ర ప్రభుత్వమా కారణమేదో తెలియదా అని ప్రశ్నించారు. రైతుల ముసుగులో ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అని అనుమానం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం చేస్తున్నారని మండిపడ్డారు. జియో పాలిటిక్స్ వల్ల ,దేశీయ ఉత్పత్తి డిమాండ్ కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు.యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వం పై ఆరోపణలు ఎందుకు చేస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మర్చిపోతే ఎలా అని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఉంటే సీఎం రేవంత్ పై శాపనార్ధాలు ఏంటని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తేనే తెలంగాణ కు యూరియా పంపిణీ చేస్తున్నారన్నారు. రైతాంగం ప్రయోజనాల కంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు చేసే నాటకాలు రైతులు నమ్మే స్థితిలో లేరని అభిప్రాయపడ్డారు.

## బాలాపూర్‌ని దర్శించుకున్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**హైదరాబాద్ :** బాలాపూర్ గణ నాధుడు నీ దర్శించుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆయనకు ఘన స్వాగతం పలికిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి , అందేలా శ్రీరాములు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జీ, రామచందర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వీరితో పాటు బీజేపీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు బాలాపూర్ కమిటీ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి గణ నాధుడు దర్శింప చేశారు శాలువ తో సన్మానించారు. ప్రహ్లాద్ జోషి మీడియా తో మాట్లాడుతూ సిద్ధ రామయ్య నే అన్నారు 1991లో బీజేపీ చీటింగ్ చేసి అధికారం లోకి వచ్చారు అని అనటం సమంజసం కాదు. కాంగ్రెస్ పార్టీ అప్పుడు రాలేదు , హిమాచల్ లో గెలిచాం, జార్ఖండ్ లో గెలిచాం. సనాతన ధర్మాన్ని కాపాడితే వస్తాము , కాంగ్రెస్ ప్రధాన మంత్రి తల్లి గారి గురించి చెప్పటం మేము ఖండిస్తున్నాం ఆమె తల్లి గురించి అణిచితి వ్యాఖ్యలు చేయటం సమాజసం కాదు రాహుల్ గాంధీ , సోనియా గాంధీ క్షమాపణ కోరాలి అని అన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరించినందుకు
## వైద్యాధికారి డాక్టర్ శ్వేతాపై సస్పెన్షన్ వేటు



**మేడ్చల్ :** విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేతాపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈ నెల 26న అల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబరేటరీ, మందుల నిల్వలను, ఆసుపత్రికి సంబంధించిన పలు రిజిష్టర్లను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు డాక్టర్ శ్వేత విధుల్లో లేకపోవడంపై కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెలవు లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాల మేరకు డీఎంహెచ్ఓ ఉమా గౌరీ అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేతను సస్పెండ్ చేశారు.

## స్టంట్ రాజకీయాలు చేస్తోన్న కాంగ్రెస్

**రంగారెడ్డి :** కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎన్నికల స్టంట్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు బీఆరెస్స్ నాయకుడు వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.పంటల సాగే లక్ష్యంగా కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని...తెలంగాణ ఏర్పడ్డాక 3 రెట్లు అధికంగా వరి సాగు జరిగిందని మహేష్ రెడ్డి అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా 12 లక్షల 30 వేల ఎకరాలకు సాగు నీరందించేలా కేసీఆర్ ప్రణాళికలు సద్దం చేసి దాదాపు నాలుగు రిజార్వాయిర్ లు పూర్తి చేశారని పేర్కొన్నారు. లక్ష్మి దేవిపల్లి రిజార్వాయిర్ నిర్మించాల్సి ఉండగా ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం జరిగిందన్నారు. గతంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మించొద్దని కాంగ్రెస్ నాయకులు కేసులు వేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్ళైనా ఒక ప్రాజెక్టు కోసం తట్టెడు మట్టి ఎత్తలేరని ...ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలొస్తున్నాయని ప్రాజెక్టుల రాగం తీస్తున్నారని ఎద్దేవా చేశారు. రద్దు చేసిన ఉద్దండపూర్ మళ్ళీ పునరుద్దరిస్తే లక్ష్మి దేవి పల్లి రిజర్వాయర్ కంటే ఎక్కువ లాభం జరుగుతుందన్నారు.

## ప్రజలకు అవసరమైన పనులు చేస్తున్నాం..
## ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డిశ్రీనివాస్ (వాసు)చెప్పారు.39వ వార్డులో ఇంతవరకు రూ. కోటి 52లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మరో 30 లక్షలతో ఈరోజు పనులు చేస్తుతున్నామని ఆయన చెప్పారు.అలాగే మరో రూ.85 లక్షల పనులకు ప్రతిపాదనలు పంపించామని ఆయన తెలిపారు. వార్డులో రూ.24 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ డివిజన్ ఇంచార్జ్ యాళ్ల ప్రదీప్ తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే లింగంపేట 5వ వీధి లో కాలువ నిర్మించకా రోడ్డు కిందకు అవడంతో దాన్ని లెవెల్ చేసేందుకు పనులు చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా తమ ఇష్టం వచ్చినట్లు పనులు చేయడం కాకుండా, ప్రజలు తమకు ఏ పనులు అవసరమో చెబితే అవి చేపడుతున్నామని చెప్పారు.ఈ వార్డు తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని గతంలో గొర్రెలరమణి తదితరులు ఈ వార్డు నుంచి ప్రాతినిధ్యం వహించారని, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీకి, 2024 ఎన్నికల్లో తనకు ఈ వార్డులో 2 వేలకు పైగా మెజారిటీ ఇచ్చారని, అందుకే ఈవార్డులో అభివృద్ధి పనులు,ప్రజలకు అవసరమైన పనులు చేయడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. లింగంపేట లో కాలువ నిర్మించారని రోడ్డు కిందకు అయిందని దాని లెవెలింగ్ పనులు చేపడుతున్నామని చెప్పారు.లింగంపేట వాంబే గృహాల చివరి బ్యాంకుకు సెప్టిక్ ట్యాంకులు నిర్మించాల్సిఉందని తన ఆదిరెడ్డి భవాని ఎమ్మెల్యేగా ఉండగా ఆ పనులు చేపడితే వైసీపీ నాయకులు వారి ఫ్లెక్సీలు కట్టుకుని హడావిడి చేసి వదిలేశారని ఆయన విమర్శించారు. ఇప్పుడు ఆ పనులు పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. ప్రభుత్వ నిధులతో ఎలాగూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అలాగే వార్డులో ఏడు ఆకుల చెట్లు ఉంటే వాటి గాలి పీల్చితే అనారోగ్యమని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తే వాటిని తొలగించేందుకు సొంత ఖర్చుతో ఎత్తయినా నిచ్చెన ఏర్పాటు చేయించి ఆ చెట్టు నరికించామని ఆయన చెప్పారు. నగరపాలకసంస్థ వద్ద ఉన్న లాడర్ అంత ఎత్తుగా లేకపోవడంతో తన డబ్బుతో నిచ్చెన ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాశీ నవీన్ కుమార్,మజ్జి రాంబాబు,గొర్రెల రమణి, చాపల నాగమణి,తుల్లి పద్మ,నాగలక్ష్మి,కరగాని వేణు,మళ్ల వెంకటరాజు, దాస్యం ప్రసాద్,దుత్తరపు గంగాధర్,సలాది ఆనంద్, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సారథ్యం యాత్ర విజయవంతం చేయాలి
### బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తలపెట్టిన సారథ్యం యాత్రలో భాగంగా సెప్టెంబర్ 1వ తారీకు రాజమహేంద్రవరం వస్తున్నారు అని ఈ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని. బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ దేశంలోనే కాదు మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా బలోపేతం కావాలని అందుకు ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు దీక్షతో పని చేయాలని పార్టీ బలోపేతం అవ్వాలి అని ఆయన అన్నారు. యాత్ర సోమవారం స్థానిక వై జంక్షన్ నుంచి దేవిచౌక్ మీదుగా సుబ్రమణ్యం మైదానం వరకు సాగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు,జిల్లా , మండల నాయకులు పాల్గొంటారు.ఈ సభకు సుమారు11,000 మంది ఈ సభకు వచ్చే అవకాశం ఉంది అని తెలియజేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొవాలని ఆయన కోరారు.

## జాతీయ హైవే రహదారుల
## సమస్యలను వేగంగా పూర్తి చెయ్యాలి

**- మోరంపూడి ఫ్లైఓవర్ సైడ్ రోడ్లు పనులు చేపట్టాలి**

**- రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల..**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** హైవేలపై పెండింగ్ లో ఉన్న బాక్స్ కల్వర్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి కోరారు. స్థిరవారం దివాన్ చెరువు జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయం నందు పి.డి రోహిత్ కుమార్ తో సమావేశంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ మోరంపూడి ఫ్లైఓవర్ సైడ్ రోడ్లు వర్షాలకు పాడై ఉన్నందున, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,వాటిని తక్షణమే పూర్తి చేయాలని, బొమ్మూరు జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించాల్సిన అవశ్యకత ఉందని ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని, బొమ్మూరు, హుకుంపేట, వేమగిరి, కడియపులంక గ్రామాలలో జాతీయ రహదారిపై బాక్స్ కల్వర్టులు నిర్మించేందుకు గతంలో ప్రతిపాదనలు పంపించామని తొందరగా మంజూరు చేయాలని కోరారు. ఇటీవల కేంద్ర మంత్రి వర్చువల్ గా శంకుస్థాపన చేసిన లాలాచెరువు జంక్షన్, ఐటీసీ జంక్షన్, వేమగిరి జంక్షన్, అలాగే దివాన్ చెరువు గామన్ జంక్షన్ తదితర ఫ్లైఓవర్ ప్రాజెక్టులపై చర్చించారు. వారితో పాటు కురుకూరి కిషోర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ద::
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**దోమల నియంత్రణకు రెగ్యులర్ గా ఫాగింగ్ చేయాలి.**

**గోదావరిఖని :** రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్. నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. దోమల నియంత్రణ కోసం ప్రతి రోజు రామగుండం నగరంలో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సార్లు ఫాగింగ్

# సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్‌మూన్..! ఈసారి భారత్‌లో కనిపిస్తుందా?

ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపురంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్'గా పిలుస్తారు. భారతదేశం సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనుంది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఏ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్రగ్రహణం మార్చి 14న ఏర్పడగా.. అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలాచోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిషపండితులు పేర్కొంటున్నారు. గ్రహణం నేపథ్యంలో ఆలయాలు మూతపడనున్నాయి. సెప్టెంబర్ 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి రాత్రి 8:58 గంటలకు ప్రారంభమవుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9:57 గంటలకు మొదలవుతుంది. ఇక సంపూర్ణ గ్రహణం రాత్రి 11:30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమిస్తుంది. సంపూర్ణ సూరగ్రహణం రాత్రి 12:52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవారు జామున 1:56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2:55గంటలకు ముగుస్తాయి. మొత్తం గ్రహణ దశలు కలిపితే 5.27గంటలు ఉంటుంది. సంపూర్ణ గ్రహణం 82 నిమిషాలు ఉంటుంది. సంపూర్ణ చంద్రగ్రహణం సమయంలో చంద్రుడు ఎరువు వర్ణంలోకి మారిపోనున్నాడు. భూమి నీడ (ఉంబ్రా)లో పూర్తిగా చంద్రుడు ఉంటాడు. ఈ సమయంలో భూమి వాతావరణం సూర్యకాంతిని వడపోస్తుంది. ఎరుపు రంగు కాంతి మాత్రమే చంద్రుడిపై పడుతుంది. దాంతో చంద్రుడు ఎరుపుగా కనిపిస్తాడు. దీన్నే బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. ఈసారి చంద్రుడి గ్రహణ తీవ్రత 1.362గా ఉండడంతో చంద్రుడు మరింత లోతుగా భూమి



నీడలోకి వెళ్లి, మామూలు కన్నా బాగా ఎరుపు రంగులో మెరుస్తాడని నిపుణులు చెబుతున్నారు. ఈ సారి ఈ గ్రహణం భారతదేశవ్యాప్తంగా కనిపిస్తుంది. ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో సంపూర్ణంగా చూడవచ్చు. బ్యాంకాక్, బీజింగ్, హాంగ్‌కాంగ్, సిడ్నీ వంటి నగరాల్లోనూ మొత్తం గ్రహణ దశలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయంలో చంద్రుడు నెమ్మదిగా ఎరుపు రంగులోకి మారతాడు. ఈ చంద్రగ్రహణాన్ని చూడవచ్చని నిపుణులు తెలిపారు. నేరుగా కళ్లతో నేరుగా చూసినా ఎలాంటి సమస్య ఉండదని.. ఇందులో అతినీల లోహిత కిరణాలు ఉండవు, కావున స్పెషల్ గ్లాసులు అవసరం లేదని చెబుతున్నారు. గ్రహణం నేపథ్యంలో భారత్‌లోని ఆలయాలు మూసివేయనున్నారు. సూతకాలం కారణంగా పూజలు, శుభకార్యాలు జరుగవు. పండితుల అభిప్రాయం ప్రకారం ఇది 'రాహుగ్రస్త చంద్రగ్రహణం' కావడంతో రాహు–కేతు శాంతి పూజలు, హనుమంతుడికి ప్రత్యేక పూజలు, విష్ణు సహస్రనామం, దుర్గ చాలీసా వంటి మంత్రపఠనాలు శుభప్రదమని పండితులు పేర్కొంటున్నారు. ఈ సమయంలో ఆహారం, పానీయాలు తీసుకోకూడదని.. గర్భిణులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. గ్రహణం పూర్తయిన తర్వాత స్నానం చేసి శుద్ధి జరుపుకోవడం, దానాలు చేయడం శుభప్రదంగా తెలిపారు.

# జపాన్‌తో భారత్ భారీ ఒప్పందాలు

**న్యూఢిల్లీ :** ఆర్థిక సహకారాన్ని పెంచే దృక్పథంతో ప్రధాని నరేంద్ర మోదీ జపాన్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో జపాన్ ప్రధాని మోదీతో పాటే ఉండటం విశేషం. జపాన్‌కు వెళ్లిన ప్రధాన మంత్రి మోదీకి జపాన్ ప్రధాన మంత్రి ఇషిబా స్వాగతం పలికారు. తరువాత ప్రతినిధి బృందం స్థాయి చర్చలు, విందులో పాల్గొన్నారు. మరుసటి రోజు నాయకులు టోక్యో నుండి సెండాయ్‌కు షింకన్‌సెన్ బుల్లెట్ రైలులో కలిసి ప్రయాణించి, కలిసి భోజనం చేశారు. టోక్యో ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. జపాన్ ప్రధాని 2 రోజుల పాటు ప్రధాని మోడీతోనే ఉన్నారు. మరి ఈ పర్యటనలో భాగంగా జరిగిన కీలక ఒప్పందాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. రాబోయే పదేళ్లలో భారత్‌లోకి ఏఖజ 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి. ఈ పర్యటన భారత్–జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం చేసింది. దీని ప్రధాన లక్ష్యం ఇండియా–జపాన్ జాయింట్ విజన్ ఫర్ ది నెక్స్ట్ డికేడ్. ఇది ఆర్థిక వృద్ధి, భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్యం, స్థిరత్వం, చలనశీలత, ప్రజల మధ్య మార్పిడి వంటి కీలక రంగాలను కవర్ చేసే రోడ్ మ్యాప్‌గా చెప్పవచ్చు. రక్షణ, మానవ వనరుల మార్పిడి నుండి డిజిటల్ ఆవిష్కరణ, కీలకమైన ఖనిజాలు, స్వచ్ఛమైన శక్తి, అంతరిక్ష అన్వేషణ, సాంస్కృతిక సహకారం వరకు విస్తృత శ్రేణి అవగాహన ఒప్పందాలపై సంతకం ఇరు దేశాల ప్రధానులు చేశారు. ఈ పర్యటనలో ఆసక్తికరమైన అంశం భారత్–జపాన్ సంబంధాల బలోపేతంగా చెప్పుకోవచ్చు. ప్రధాని మోదీ, ఇద్దరు మాజీ జపాన్ ప్రధానులు యోషిహిదే సుగా, ఫ్యూమియో కిషిడాను కలిశారు. అలాగే ఎంపీల బృందంతో పాటు స్పీకర్‌ను కూడా కలిశారు. భారత ముఖ్యమంత్రులకు సమానమైన 16 ప్రిఫెక్చర్ల గవర్నర్లు ప్రధాని మోదీతో సంభాషించడానికి టోక్యోను సందర్శించారు.



### ఖనిజాలతో ఎంతో మేలు

జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్–జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. భారతదేశం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. జపాన్ పెట్టుబడి పెరగడం భారతదేశ సామర్థ్యంపై విశ్వాసానికి సంకేతం. ప్రపంచాన్ని బెదిరించే తప్పు చేయకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది సందేశం. అమెరికాకు ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు భారతదేశం ఇతర దేశాలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. భారతదేశంలో ఒక దశాబ్దంలో 10 వేల బిలియన్ యెన్లను పెట్టుబడి పెట్టాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతికత వంటి అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచడానికి రెండు వైపులా ఒక ప్రధాన రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే భారతదేశం–జపాన్ మధ్య ఖనిజ వనరులపై కీలక సహకార ఒప్పందం కుదరడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జపాన్‌లో 15వ భారతదేశం–జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో జపాన్ ప్రధాన మంత్రి షిగేరు ఇషిబాతో భేటీ కావడం గొప్ప మైలురాయి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, రవాణా రంగాల్లో భాగస్వామ్యం, ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, అరుదైన భూమి అంశాలు వంటి బహుళ రంగాలలో సహకరించుకోవడానికి రెండు దేశాల ప్రధాన మంత్రులు కట్టుబడి ఉన్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఖనిజ వనరుల రంగంలో జపాన్ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం–పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఓఇఎ)తో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ సహకార ఒప్పందం (ఓసీఅ) కుదరడం సంతోషించదగ్గ విషయం అన్నారు కిషన్ రెడ్డి. భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలలో ఇది భాగం అన్నారు. ఇది మన ఇంధన భద్రత, జాతీయ భద్రత, ఆహార భద్రతా లక్ష్యాలను సాధించడమే కాకుండా నికర సున్నా ఉద్గార లక్ష్యాలను సాధించడానికి అవసరమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారతదేశం వనరులు అధికంగా ఉన్న దేశాలలో కీలకమైన ఖనిజాల కోసం అన్వేషణ ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మైనింగ్, ప్రాసెసింగ్ రంగాల్లోఉమ్మడి పెట్టుబడులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం విధానాలు, నిబంధనలు, కీలకమైన ఖనిజ ప్రాజెక్టుల ఉమ్మడి అభివృద్ధి, మైనింగ్ వేలం, స్థిరమైన లోతైన సముద్ర మైనింగ్, ఖనిజ వెలికితీత, ప్రాసెసింగ్, కీలకమైన ఖనిజాల నిల్వ కోసం ప్రయత్నాలలో ఇతర సంబంధిత సమాచారంతో సహా ఖనిజ వనరులపై రెండు దేశాల మధ్య సమాచార మార్పిడి జరుగనుంది. అదనంగా, రెండు దేశాల మధ్య పరస్పరం లిఖితపూర్వకంగా అంగీకరించిన ఏవైనా ఇతర రకాల సహకారాన్ని కూడా అనుసరించడం జరుగుతుందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్




ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. అయితే, ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నారు. ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే. 1993 నుంచి 1998 వరకూ అజ్మేర్‌లోని కిషన్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. నిబంధనల ప్రకారం.. రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే రూ.35వేల పింఛనుకు అర్హులు. ఈ రూల్స్ ప్రకారం.. ఆయన 2019 జులై వరకూ మాజీ శాసనసభ్యుడిగా ధన్‌ఖడ్ పెన్షన్ పొందారు. అయితే, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులవడంతో పెన్షన్ ఆగిపోయింది. 2019 నుంచి 2022 మధ్య పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022 ఆగస్టులో ఉపరాష్ట్రపతిగా నియమితులయ్యారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతిగా తన పదవీకాలం ముగియడంతో మాజీ ఎమ్మెల్యేగా తన పెన్షన్‌ను తిరిగి ప్రారంభించాలని కోరుతూ ధన్‌ఖడ్ రాజస్థాన్ అసెంబ్లీ సచివాలయానికి కొత్తగా దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ విషయాన్ని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవనాని తాజాగా వెల్లడించారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరాఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. కాగా, రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది. అంతేకాదు వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపు కూడా ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ ఎమ్మెల్యేకి 20 శాతం అదనపు పింఛను అందుతుంది. 80 ఏళ్లు దాటితే అది 30 శాతంగా ఉంటుంది. ప్రస్తుతం ధన్‌ఖడ్ వయసు 74 ఏళ్లు కావడంతో ఆయనకు మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కింద రూ.42 వేల వరకు వస్తుంది.

## చైనా చేరుకున్న ప్రధాని మోదీ.. ఏడేళ్ల తర్వాత తొలిసారి




ఇంటర్నెట్ డెస్క్: ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు లో పాల్గొనేందుకు ఆయన తియాంజిన్‌కు చేరుకున్నారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్–చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. చైనాలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. జపాన్‌లో రెండు రోజుల పర్యటన అనంతరం ప్రధాని మోదీ చైనాకు చేరుకున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా నిర్వహించనున్న ఎస్‌సీవో సదస్సులో పాల్గొననున్నారు. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ సహా ఆయా దేశాధినేతలతో సమావేశం కానున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకువచ్చేందుకు భారత్– చైనా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అంతకుముందు ఓ ఇంటర్వ్యూలో చెప్పిన విషయం తెలిసిందే. భారత ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తన జపాన్ పర్యటన కొనసాగిందని ప్రధాని మోదీ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ పర్యటన సందర్భంగా భారత్– జపాన్‌ల మధ్య దాదాపు 13 ఒప్పందాలు ఖరారయినట్లు తెలుస్తోంది. భారత్‌లో వచ్చే దశాబ్దకాలంలో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ సుముఖత వ్యక్తంచేసింది. సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, టెలికాం సహా కీలకమైన ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు వంటి వ్యూహాత్మక రంగాల్లో సహకారం పెంచుకునేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి.

## శాశ్వత మిత్రులు.. శత్రువులు ఉండరు



**ఇంటర్నెట్‌డెస్క్:** దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి–ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. "ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోంది. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదు" అని మంత్రి పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణంలోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు



**న్యూయార్క్:** రష్యా నుంచి భారత్ ఇంధనం కొనుగోలు చేయడం వల్లే.. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం చేయగలుగుతోందని ఇటీవల అమెరికా ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవర్రో పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే శ్వేతసౌధం సలహాదారుడు చేసిన వ్యాఖ్యలను అమెరికా అమెరికా యూదు కమ్యూనిటీ ఖండించింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు అని, భారత్, అమెరికా మధ్య బంధాన్ని మళ్లీ బలోపేతం చేయాలని యూద వర్గం పేర్కొన్నది. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడం వల్ల పుతిన్‌కు ఇండియా నిధులు ఇచ్చినట్లు అవుతోందని, దాని వల్లే ఆ దేశం ఉక్రెయిన్‌తో పోరాడుతున్నట్లు శ్వేతసౌధ వాణిజ్య సలహాదారు పీటర్ నవరో ఆరోపించారు. దీంతో అమెరికా, భారత్ మధ్య అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో జువిష్ అడ్వకసీ గ్రూపు స్పందిస్తూ.. భారత్‌పై అమెరికా అధికారులు చేస్తున్న వ్యాఖ్యలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నట్లు పేర్కొన్నది. భారత్ ప్రతిష్టను దిగజార్చే రీతిలో ఆ వ్యాఖ్యలు ఉన్నట్లు యూదు గ్రూపు ఆరోపించింది. పుతిన్ యుద్ధ నేరాలకు భారత్‌ది బాధ్యత కాదు అని, అమెరికాతో భారత్‌కు వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నదని ఆ గ్రూపు తెలిపింది. విలువైన ఆ బంధాన్ని మళ్లీ గాడిలో పెట్టాలని యూదు గ్రూపు పేర్కొన్నది.

## సభలో అంతరాయాలతో ఎంపీలకే నష్టం.. ప్రభుత్వానికి కాదు





**ఇంటర్నెట్ డెస్క్:** పార్లమెంటులో తరచూ అంతరాయం కలిగించడం వల్ల సభ్యులకే నష్టం వాటిల్లుతుందని, ప్రభుత్వానికి కాదని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. చర్చల్లో పాల్గొనాలని తమ నాయకులపై ఆ పార్టీల ఎంపీలు ఒత్తిడి తేవాలన్నారు. గొడవలు, అంతరాయాలకు పాల్పడితే చివరకు అది పార్లమెంటు సభ్యులకే నష్టం కలిగిస్తుందన్నారు. అంతరాయం కలిగించాలంటూ నేతలు ఇచ్చే ఆదేశాలను అడ్డుకోవాలని యువ ఎంపీలకు కేంద్ర మంత్రి సూచించారు. "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ వ్యవస్థ" అన్న అంశంపై కర్ణాటక హైకోర్టు న్యాయవాదులు ఏర్పాటు చేసిన సభలో రిజిజు మాట్లాడుతూ.. "సభలో గందరగోళం సృష్టించడం తప్పితే చర్చల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపని నేతపై ఒత్తిడి తేవాలి. సభలో అంతరాయం కలిగిస్తే సభ్యులకే నష్టం. ప్రభుత్వానికి కాదు. అవసరమైనప్పుడు ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెడుతుంది. చివరకు సభ్యులే నష్టపోతారు. ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాలను ప్రస్తావించిన రిజిజు.. చర్చల్లో పాల్గొనాలని విపక్ష పార్టీలకు అనేకసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. సభా కార్యకలాపాలకు సంబంధించి ప్రతిరోజు ఉదయమే జాబితా సిద్ధమవుతుందని, ఏయే అంశాలు చర్చించాలి, ఎంత సమయం అనే విషయాన్ని ముందస్తుగా నిర్ణయిస్తారన్నారు. కానీ, నేతల సూచనల మేరకు ఆయా విపక్ష పార్టీ సభ్యులు సభలో నడుచుకుంటారని, తద్వారా అంతరాయం కలిగిస్తారని అన్నారు. ఈ విషయంపై యువ ఎంపీలు ఆలోచన చేయాలని, చర్చల్లో పాల్గొనాలని సూచించారు.



# పుట్టగొడుగులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

చిన్నగా కనిపించే పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో విటమిన్లు, సెలీనియం, పొటాషియం లాంటి కీలకమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కేవలం రుచికరమైన ఆహారంగా మాత్రమే కాకుండా, పుట్టగొడుగులు ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి.ఉదయం లేవగానే అలసటగా అనిపిస్తే, అది శరీరంలో బీ-విటమిన్ల కొరత వల్ల కావచ్చు. పుట్టగొడుగుల్లో విటమిన్ దీ2, దీ3, పాంతోథెనిక్ ఆమ్లం వంటి కీలక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందించడంతో పాటు, నాడీ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అలాగే, హార్మోన్ల ఉత్పత్తిలో కీలకపాత్ర పోషించేవి కూడా ఇవే. అందుకే, రోజును చురుగ్గా ప్రారంభించాలంటే పుట్టగొడుగులు మంచి ఆప్షన్. లిశాకాహారులకు ప్రత్యేకంగా ఉపయోగకరమైనవి :పుట్టగొడుగుల్లో సెలీనియం అనే ఖనిజం గణనీయంగా ఉంటుంది. ఇది ప్రధానంగా మాంసాహారంలో కనిపించే పోషకం కావడంతో, శాకాహారులకు ఇది వరం లాంటిది. సెలీనియం కణాలను రక్షించడంలో, రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, థైరాయిడ్ గ్రంథి సమర్థవంతంగా పనిచేయడంలో సహాయపడుతుంది. లిపొటాషియంలో కూడా ముందంజ : అరటిపండ్లు పొటాషియానికి ప్రసిద్ధమైనప్పటికీ, పుట్టగొడుగులు కూడా అధిక స్థాయిలో పొటాషియాన్ని అందిస్తాయి. ఇది కండరాల పనితీరును మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో, శరీరంలో నీటి సంతులనాన్ని నిలబెట్టడంలో సహాయపడుతుంది. కళ్ల ఎర్రదనం, కండరాల అలసట లాంటి లక్షణాలున్నప్పుడు, పోషక లోపాన్ని తీర్చే దారిలో పుట్టగొడుగులు ఉపయోగపడతాయి.ప్రకృతి అందించిన మల్టీవిటమిన్ రాగి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుట్టగొడుగుల్లో సహజంగానే లభిస్తాయి. ఇవి శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటు, ఐరన్ శోషణను మెరుగుపరుస్తాయి. అందుకే, పుట్టగొడుగులను 'ప్రకృతిలోని మినీ మల్టీవిటమిన్' అని వ్యవహరిస్తారు.మెదడు ఆరోగ్యానికి మేలు పుట్టగొడుగుల్లో గ్లూటాతియోన్, ఎర్గోథియోనిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీర కణాలను ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కాపాడుతూ, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ముఖ్యంగా ఎర్గోథియోనిన్ మెదడు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. వెల్లుల్లితో కలిపి వాడితే ఈ ప్రయోజనాలు మరింతగా పొందవచ్చు. లిజీర్ణవ్యవస్థకు మేలు చేసే ఫైబర్: పుట్టగొడుగుల్లో ఫైబర్ మోతాదు ఎక్కువగా ఉండడం, కాలరీలు తక్కువగా ఉండటం వలన ఇవి జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తాయి. బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్ కడుపులో మంచిబ్యాక్టీరియా పెరుగుదలకు దోహదం చేస్తూ, అజీర్ణం, కడుపునొప్పులు వంటి సమస్యలకు ఉపశమనం కలిగిస్తుంది. ముగింపు మాట:పుట్టగొడుగులు కేవలం వంటలకే పరిమితమైన కూరగాయలు కావు. ఇవి శరీరానికి శక్తి, జ్ఞాపకశక్తి, రోగనిరోధక శక్తిని అందించే అద్భుతమైన ఆహారం. ఆరోగ్యాన్ని బలోపేతం చేసుకోవాలంటే, ఇవి మీ డైట్‌లో తప్పకుండా చోటు దక్కించుకోవాలి.

# కీళ్ళను దెబ్బతీసే నడక అలవాట్లు..



ఆరోగ్య దృష్ట్యా సాధారణంగా ఇటీవల చాలా మంది వాకింగ్‌కు ప్రిఫరెన్స్ ఇస్తున్నారు. అలాగే నడక అనేది మనం ప్రతిరోజూ దాని గురించి నిజంగా ఆలోచించకుండా చేసే పని. కానీ మీరు నడిచే విధానం కీళ్ల నొప్పులను మరింత తీవ్రతరం చేస్తుందని నిపుణులు సూచిస్తుంటారు. కాలక్రమేణా మనం అలవాటు చేసుకునే కొన్ని అలవాట్లు, సాధారణంగా తెలియకుండానే మన మోకాళ్లు, తుంటి, చీలమండలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తాయి. ఒక చిన్న మార్పు కానీ పెద్ద తేడాను కలిగిస్తుంది. మీరు మీ పాదం మీ ముందు పడుతుందని అర్థం చేసుకుంటే, మీరు దానిని దాటినప్పుడు అది మీ సమతుల్యతను దెబ్బతీస్తుంది. మీ కాలు మీద ఒత్తిడిని కలిగిస్తుంది. మడమ నేలను బలంగా తాకుతుంది. కాగా ఆ షాక్ మీ కీళ్ల గుండా ప్రయాణిస్తుంది. తక్కువ, వేగవంతమైన దశలతో నడవడం సాధారణంగా మీ శరీరానికి మంచిది. మీ చేతులు ప్రయాణం కోసం మాత్రమే కాకుండా, సమతుల్యంగా ఉండటానికి కూడా సహాయపడతాయి. అవి చాలా గట్టిగా లేదా ఎక్కువగా ఊపుతూ ఉంటే, మీరు కొంచెం దూరంగా ఉన్నట్లు అనిపించవచ్చు. మీ మోచేతులను కొద్దిగా వంచి, మీ చేతులను మీ అడుగులకు అనుగుణంగా సున్నితంగా ఊపనివ్వడం మంచి నియమం.ఇది చాలా పెద్ద తప్పు. మీ బూట్లకు సరైన సపోర్ట్ లేకపోతే లేదా అవి పాతబడి, అరిగిపోయి ఉంటే, మీరు దానిని మీ కీళ్లలో అనుభవిస్తారు. మంచి ఆర్చ్ సపోర్ట్, మృదువైన కుషనింగ్, సోల్‌లో తగినంత ఫ్లెక్సిబిలిటీ ఉన్న జత కోసం చూడండి. మీరు క్రమం తప్పకుండా నడుస్తుంటే, ప్రతి కొన్ని నెలలకు వాటిని మార్చండి. మనలో చాలా మంది దీనికి దోషులమే. మీరు టెక్స్ట్ చేస్తున్నప్పుడు నడుస్తున్నప్పుడు, మీ మెడ వంగి, మీ వెన్నెముక వంగి, మీ శరీరం నొప్పులకు దారితీసే విధంగా నష్టాన్ని భర్తీ చేస్తుంది. నడుస్తున్నప్పుడు మీ ఫోన్‌ను దూరంగా ఉంచడానికి ప్రయత్నించండి. నడక అధిక ప్రభావ వ్యాయామం కాకపోయినా, మీ శరీరం వేడెక్కడానికి, చల్లబరచడానికి ఇంకా సమయం కావాలి. మీ నడకను నెమ్మదిగా ప్రారంభించి, వేగవంతమైన వేగంతో ప్రారంభించండి. మీరు పూర్తి చేసిన తర్వాత, మీ పిరుదులు, తొడలు, వీపును సాగదీయడానికి ఐదు నిమిషాలు కేటాయించండి. మీరు వదులుగా ఉన్నట్లు భావిస్తారు. మరుసటి రోజు దృఢత్వం వచ్చే అవకాశాలు తగ్గుతాయి. కొన్నిసార్లు మనం వేగంగా నడిచినప్పుడు, మనం ఒక లయలోకి వస్తాం. కానీ సరిగ్గా శ్వాస తీసుకోవడం మర్చిపోతాం. నిస్సార శ్వాసలు మీ కండరాలను బిగుతుగా చేస్తాయి. ఇది మీ కీళ్ల కదలికను ప్రభావితం చేస్తుంది. మీ ముక్కు ద్వారా గాలి పీల్చుకుని, మీ నోటి ద్వారా గాలి పీల్చడానికి ప్రయత్నించండి. కాంక్రీటు మీ కీళ్లపై కఠినంగా ఉంటుంది. మీకు వీలైతే, మీ మార్గాలను గడ్డి, మట్టి మార్గాలు లేదా ట్రాక్‌లతో కలపండి. మృదువైన నేల మీ మోకాళు ,, తుంటిపై పడే ప్రభావాన్ని కొంతవరకు గ్రహించడంలో సహాయపడుతుంది.

# ఇడ్లీ లేదా ఉప్మా.. ఏ అల్పాహారం ఎక్కువ ఆరోగ్యం?



రోజంతా శక్తినివ్వడానికి అల్పాహారం చాలా ముఖ్యం. అందుకే ఉదయం అల్పాహారం పోషకాలతో నిండి ఉండాలని అంటారు. భారతీయ ఇళ్లలో, ఉదయం చాలామంది భారీగానే అల్పాహారం తీసుకుంటారు. కొంతమంది ఉదయం ఆరోగ్యకరమైన, తేలికపాటి అల్పాహారంతో ప్రారంభిస్తారు. ఇందులో పోహా, ఇడ్లీ, ఉప్మా వంటివి తీసుకుంటారు. ఇడ్లీ-ఉప్మా అనేవి పోషకాలతో నిండిన రెండు అల్పాహారాలు. ఈ రెండు అల్పాహారాలను దక్షిణ భారతదేశంలో ఎక్కువగా తింటారు. అదే సమయంలో, ఇప్పుడు భారతదేశంలోని అనేక ప్రాంతాలలో వీటిని ఇష్టపడుతున్నారు. ఇడ్లీ అనేది బియ్యం పిండి, సెమోలినాతో తయారుచేసిన అల్పాహారం. ఇది చాలా తేలికైనది. పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇడ్లీ కార్బోహైడ్రేట్లకు అద్భుతమైన మూలం. దీంతో పాటు, ప్రోటీన్, డైటరీ ఫైబర్, ఐరన్, విటమిన్ బి, కాల్షియం కూడా ఇందులో ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇడ్లీ మంచి ఎంపిక. ఎందుకంటే దీనిని నూనె లేకుండా ఆవిరి మీద ఉడికించి వండుతారు. అలాగే, ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. మీడియం సైజు ఇడ్లీ 35-39 కిలో కేలరీలు కలిగి ఉంటుంది. ఉప్మా గురించి చెప్పాలంటే, ఇందులో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, కొవ్వు వంటి పోషకాలు ఉంటాయి. దీంతో పాటు, అనేక రకాల కూరగాయలను ఇందులో ఉపయోగిస్తారు. దీనివల్ల పోషకాలు కూడా పెరుగుతాయి. ఉప్మా ఫైబర్‌కు అద్భుతమైన మూలం. దీని కారణంగా ఇది సులభంగా జీర్ణం అవుతుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. ఫైబర్ ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇనుము ఉండటం వల్ల, ఇది రక్తహీనత రోగులకు కూడా ఉపయోగపడుతుంది. 1 కప్పు ఉప్మాలో దాదాపు 120 కిలో కేలరీలు ఉంటాయి. అయితే, ఉప్మాకు ఏ పదార్థాలు జోడించే దానిపై ఆధారపడి కేలరీల పరిమాణం ఎక్కువ లేదా తక్కువగా ఉండవచ్చు. ఇడ్లీ-ఉప్మా రెండూ ఆరోగ్యకరమైన ఎంపికలు అయినప్పటికీ.. కానీ ఒకదాన్ని ఎంచుకునే విషయానికి వస్తే, ఇడ్లీ ఉప్మా కంటే కొంచెం మెరుగ్గా ఉంటుంది. ఎందుకంటే ఇడ్లీ చేయడానికి నూనె అవసరం లేదు. పులియబెట్టిన పిండిని ఉపయోగిస్తారు. అదే సమయంలో, సెమోలినాను గ్లూటెన్ రహితంగా తయారు చేయడానికి ఉపయోగిస్తారు. దీనితో పాటు, ఇడ్లీ తక్కువ కొవ్వు, ప్రోబయోటిక్ అధికంగా ఉంటుంది. ఇడ్లీ తినడం మంచిది. మీరు ఉప్మాను మంచి ఎంపికగా కూడా పరిగణించవచ్చు. ఉప్మాను కూడా సెమోలినా నుండి తయారు చేస్తారు. ఇందులో అనేక రకాల కూరగాయలను ఉపయోగిస్తారు. దీని కారణంగా దాని పోషకాలు పెరుగుతాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, బరువు తగ్గడానికి ఉప్మా మంచి ఎంపిక. మీరు మీ అవసరాన్ని బట్టి ఇడ్లీ-ఉప్మా తినవచ్చు.

## జీలకర్ర నీళ్లను పరగడుపునే తాగితే ఎన్ని లాభాలు..



జీలకర్ర మనందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఎంతో కాలంగా వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. జీలకర్రను రోజూ మనం వంటల్లో వేస్తుంటాం. ఇది చక్కని సువాసనను కలిగి ఉంటుంది. జీలకర్రను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే దీన్ని నేరుగా తినలేరు. కానీ జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఉదయం పరగడుపునే తాగవచ్చు. రోజూ ఉదయం పరగడుపునే జీలకర్ర నీళ్లను ఒక కప్పు మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. జీలకర్రలో కుమినాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పరగడుపునే జీలకర్ర నీళ్లను తాగడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీలకర్ర నీళ్లను సేవిస్తుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు జీలకర్ర నీళ్లను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ నీళ్లను తాగితే ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జీలకర్ర నీళ్లను సేవించడం వల్ల శరీరంలో ఉన్న టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. జీలకర్ర నీళ్లను తాగుతుంటే లివర్, కిడ్నీలు సైతం శుభ్రంగా ఉంటాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. జీలకర్రలో ఐరన్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీని వల్ల ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. జీలకర్రలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా మొటిమలను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తొలగిపోతాయి. జీలకర్ర నీళ్లను రోజూ తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం.. ఈ నీళ్లను తాగితే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. జీలకర్ర నీళ్లు బీపీని తగ్గించడంలో సహాయం చేస్తాయి. కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. దీని వల్ల రక్త నాళాల్లోని అడ్డంకులు తొలగిపోతాయి.

బిజినెస్ వాయిస్

# భారత్‌లో జపాన్ పెట్టుబడుల సునామీ..
# ఖనిజ వనరులపై కుదిరిన ఒప్పందం

జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్-జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్-జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. భారతదేశం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. జపాన్ పెట్టుబడి పెరగడం భారతదేశ సామర్థ్యంపై విశ్వాసానికి సంకేతం. ప్రపంచాన్ని బెదిరించే తప్పు చేయకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది సందేశం. అమెరికాకు ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు భారతదేశం ఇతర దేశాలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఈ క్రమంలోనే శుక్రవారం(ఆగస్టు 29) భారతదేశంలో ఒక దశాబ్దంలో 10 వేల బిలియన్ యెన్లను పెట్టుబడి పెట్టాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతికత వంటి అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచడానికి రెండు



వైపులా ఒక ప్రధాన రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే భారతదేశం-జపాన్ మధ్య ఖనిజ వనరులపై కీలక సహకార ఒప్పందం కుదరడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జపాన్‌లో 15వ భారతదేశం-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో జపాన్ ప్రధాన మంత్రి షిగేరు ఇషిబాతో భేటీ కావడం గొప్ప మైలురాయి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, రవాణా రంగాల్లో భాగస్వామ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, అరుదైన భూమి అంశాలు వంటి బహుళ రంగాలలో సహకరించుకోవడానికి రెండు దేశాల ప్రధాన మంత్రులు కట్టుబడి ఉన్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఖనిజ వనరుల రంగంలో జపాన్ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం-పరిశ్రమల మంత్రిత్వ శాఖతో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ సహకార ఒప్పందం కుదరడం సంతోషించదగ్గ విషయం అన్నారు కిషన్ రెడ్డి. భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలలో ఇది భాగం అన్నారు. ఇది మన ఇంధన భద్రత, జాతీయ భద్రత, ఆహార భద్రతా లక్ష్యాలను సాధించడమే కాకుండా నికర సున్నా ఉద్గార లక్ష్యాలను సాధించడానికి అవసరమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారతదేశం వనరులు అధికంగా ఉన్న దేశాలలో కీలకమైన ఖనిజాల కోసం అన్వేషణ ప్రారంభిం చినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మైనింగ్, ప్రాసెసింగ్ రంగాల్లోఉమ్మడి పెట్టుబడులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం విధానాలు, నిబంధనలు, కీలకమైన ఖనిజ ప్రాజెక్టుల ఉమ్మడి అభివృద్ధి, మైనింగ్ వేలం, స్థిరమైన లోతైన సముద్ర మైనింగ్, ఖనిజ వెలికితీత, ప్రాసెసింగ్, కీలకమైన ఖనిజాల నిల్వ కోసం ప్రయత్నాలలో ఇతర సంబంధిత సమాచారంతో సహా ఖనిజ వనరులపై రెండు దేశాల మధ్య సమాచార మార్పిడి జరుగనుంది. అదనంగా, రెండు దేశాల మధ్య పరస్పరం లిఖితపూర్వకంగా అంగీకరించిన ఏవైనా ఇతర రకాల సహకారాన్ని కూడా అనుసరించడం జరుగుతుందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ పటేల్



అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా ఆర్బీఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు. కె సుబ్రమణియన్ స్థానంలో నియమితులైన ఆయన భారత్‌తో పాటు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకలకు ప్రాతినిధ్యం వహిస్తారని ఐఎంఎఫ్ వర్గాలు వెల్లడించాయి. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి అర్థ శాస్త్రంలో డిగ్రీ, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్, యేల్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ చేసిన పటేల్ 1990వ దశకం ప్రారంభంలో ఐఎంఎఫ్‌లో పని చేశారు. 2016 సెప్టెంబర్‌లో రఘురామ్ రాజన్ స్థానంలో ఉర్జిత్ ఆర్బీఐ 24వ గవర్నర్‌గా నియమితులయ్యారు. సెంట్రల్ బ్యాంక్ స్వయం ప్రతిపత్తి, మిగులు నిల్వలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వంతో బహిరంగ వివాదం తలెత్తడంతో వ్యక్తిగత కారణాలను చూపుతూ 2018 డిసెంబరులో ఆయన రాజీనామా చేశారు. కాగా.. ఐఎంఎఫ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ నియామకానికి కేంద్రం ఆమోదం తెలపడం విశేషం.

## ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో అదిరే ఆఫర్లు..
## ఈ ఫోన్లపై సూపర్ డిస్కౌంట్స్




ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ సేల్‌లో శామ్‌సంగ్, యాపిల్, రియల్ మీ వంటి మొదలైన బ్రాండ్‌ల నుండి ఫోన్‌లను అతి తక్కువ ధరలకే కొనుగోలు చేయవచ్చు. అలాగే ఈసారి ఐఫోన్ 16 పై భారీ డిస్కౌంట్ ఉండనుంది. ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ అతిపెద్ద పండుగ సీజన్ సేల్ అయిన బిగ్ బిలియన్ డేస్‌ను త్వరలో ప్రారంభించనుంది. ఈ సేల్ గురించి కంపెనీ అధికారికంగా ప్రకటించింది. గతంలో మాదిరేగానే ఈసారి కూడా స్మార్ట్‌ఫోన్‌లు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులపై భారీ తగ్గింపులు లభించనున్నాయి. ముఖ్యంగా శామ్‌సంగ్, ఆపిల్, మోటరోలా, రియల్‌మీ వంటి ప్రముఖ బ్రాండ్‌ల ఉత్పత్తులపై కళ్లుచెదిరే ఆఫర్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రత్యేక మైక్రోసైట్‌ను కూడా సిద్ధం చేసింది. ఈ సంవత్సరం సేల్‌ను గతేడాది కంటే పెద్ద ఎత్తున నిర్వహించాలని కంపెనీ భావిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఏ ఉత్పత్తులపై ఎంత డిస్కౌంట్ ఉంటుంది అనే వివరాలను ఫ్లిప్‌కార్ట్ వెల్లడించలేదు. ఈ సేల్ సాధారణంగా ప్రతి సంవత్సరం దసరా, దీపావళి పండుగ సమయాల్లో జరుగుతుంది. ఈ సేల్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. ఆపిల్ ఐఫోన్‌లపై లభించే ఆఫర్లు. ఈ సంవత్సరం విడుదలైన ఐఫోన్ 16 సిరీస్ ధర భారీగా తగ్గుతుందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఐఫోన్ 16 బేసిక్ వేరియంట్‌ను రూ. 49,999కి కొనుగోలు చేయవచ్చని ట్విట్టర్, రెడ్డిట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐఫోన్ 15, ఐఫోన్ 14 సిరీస్‌ల స్టాక్‌ను క్లియర్ చేయడానికి కూడా మంచి ఆఫర్లను ప్రకటించే అవకాశం ఉంది. అలాగే ఈ సంవత్సరం ప్రారంభంలో విడుదలైన శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 సిరీస్పై కూడా భారీ తగ్గింపులు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా భవిష్యత్తులో విడుదల కానున్న శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్‌ఈ మోడల్‌ను కూడా ఈ సేల్‌లో మంచి ధరకు కొనుగోలు చేయవచ్చని నివేదికలు చెబుతున్నాయి.

## వచ్చే ఏడాది జియో ఐపీఓ




అందరూ ఎదురుచూస్తున్న, భారత చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓగా చెబుతున్న రిలయన్స్ జియో పబ్లిక్ ఇష్యూ వచ్చే ఏడాది ప్రథమార్ధంలోనే రానుందని రిలయన్స్ ఇండస్ట్రీస్(ఆర్ఐఎల్) అధిపతి ముకేశ్ అంబానీ స్పష్టం చేశారు. ఐపీఓ కోసం జియో అన్ని విధాలా సిద్ధమవుతోందన్నారు. ఇన్వెస్టర్లకు ఇది అత్యంత ఆకర్షణీయ అవకాశంగా ఉండగలదని శుక్రవారం జరిగిన ఆర్ఐఎల్ వార్షిక సమావేశంలో పేర్కొన్నారు. 2027 కల్లా ఎబిటాను 2022 నాటి రూ.1.25 లక్షల కోట్ల నుంచి రెట్టింపు చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రూప్‌నకు సంబంధించిన పలు అంశాలను వాటాదార్లతో పంచుకున్నారు. మెటా, గూగుల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యంతో ఏఐ అనుబంధ సంస్థ 'రిలయన్స్ ఇంటలిజెన్స్'ను ఏర్పాటు చేయనున్నట్లు ముకేశ్ ప్రకటించారు. ప్రతీ ఒక్కరికీ, ప్రతీ చోటకు ఏఐని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కంపెనీ ఏఐ రెడీ డేటా సెంటర్లను గిగావాట్ పరిమాణంలో నిర్మించనుందని తెలిపారు. భారత్‌కు తదుపరి తరం ఏఐ మౌలిక వసతులను, ఏఐ సేవలను, ఏఐ నిపుణులను అందించడమే రిలయన్స్ ఇంటలిజెన్స్ లక్ష్యాలని స్పష్టం చేశారు. ఆర్ఐఎల్, మెటా కలిసి రూ.855 కోట్ల ప్రాథమిక పెట్టుబడులతో ఒక ఏఐ సంయుక్త సంస్థ(70:30)ను ఏర్పాటు చేయనున్నారు. ఏఐ రెడీ డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి గూగుల్‌తోనూ ఆర్ఐఎల్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. 50 కోట్లకు పైగా వినియోగదారులున్న జియోలో ఎంత మేర వాటా విక్రయం ఉంటుందన్నదనీ ముకేశ్ వెల్లడించనప్పటికీ 10% వాటా అమ్మవచ్చన్న వార్తలున్నాయి. ఆర్ఐఎల్‌కు ప్రస్తుతం జియోప్లాట్‌ఫామ్స్‌లో 66.3% వాటా ఉండగా, ఫేస్‌బుక్‌కు 10%, గూగుల్‌కు 7.7% వాటాలున్నాయి. జియో విలువ 136-154 బి. డాలర్లుగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఐపీఓకు వచ్చాక ప్రపంచంలోనే అతిపెద్ద ఆరో టెలికాం కంపెనీగా మారే అవకాశం ఉంది. 2019లో తొలిసారిగా జియో ఐపీఓ గురించి ముకేశ్ ప్రస్తావించారు. 2030 కల్లా 5జీ నుంచి 6జీకి వినియోగదార్లను తీసుకెళతామన్నారు. స్వచ్ఛ ఇంధన వ్యాపారంలో కంపెనీ దూకుడుగా వ్యవహరించనుంది. 2026లో ఒక మెగా బ్యాటరీ గిగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనుంది. సింగపూర్ పరిమణంతో పోలిస్తే మూడింతలుండే ఒక సౌర విద్యుత్ ప్రాజెక్టునూ తీసుకురానున్నారు. 2032 కల్లా 3 మిలియన్ టన్నుల హరిత హైడ్రోజన్ సామర్థ్యాన్ని లక్ష్యంగా కంపెనీ పెట్టుకుంది. సౌర, బ్యాటరీ స్టోరేజీ, హైడ్రోజన్.. ఇలా స్వచ్ఛ ఇంధన వ్యవస్థనంతా ఒక గొడుగు కిందకు తీసుకురానున్నట్లు ముకేశ్ తెలిపారు. జామ్ నగర్‌ను 'కొత్త రిలయన్స్, సరికొత్త భారత్'కు ముఖచిత్రంగా మారుస్తామన్నారు.

# వైభవ్ ఆయుశ్ మాత్రే..
# అతడే ముందుగా టీమిండియాలోకి వస్తాడు!

భారత క్రికెట్‌లో గత కొంతకాలంగా ఇద్దరు యువ ఆటగాళ్ల పేర్లు మారుమ్రోగిపోతున్నాయి. ఒకరు వైభవ్ సూర్యవంశీ మరొకరు ఆయుశ్ మాత్రే. ఐపీఎల్-2025 సందర్భంగా అరంగేట్రం చేసిన పద్నాలుగేళ్ల వైభవ్ సూర్యవంశీ.. రాజస్తాన్ రాయల్స్ తరఫున సత్తా చాటాడు.

**చిచ్చర పిడుగు**

కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. అత్యంత పిన్న వయసులో క్యాష్ రిచ్‌లీగ్‌లో శతక్కొట్టిన క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు వైభవ్. సంజూ శాంసన్ గైర్హాజరీలో రాయల్స్ ఓపెనర్‌గా రాణించాడు. మరోవైపు.. ఆయుశ్ మాత్రే చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఐపీఎల్‌లో అడుగుపెట్టి.. అద్భుత ప్రదర్శన కనబరిచాడు.

**ఆయుశ్ ధనాధన్**

ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆయుశ్ ఏడు ఇన్నింగ్స్‌ఆడి 240 పరుగులు సాధించాడు. ఇందులో ఓ భారీ హాఫ్ సెంచరీ (94) ఉంది. శతకం చేసే అవకాశం చేజారినా అద్భుత ప్రదర్శనతో ఆయుశ్ ఆకట్టుకున్నాడంటూ అతడిపై ప్రశంసలు కురిశాయి.

**ఇంగ్లండ్ పర్యటనలో ఇరగదీసిన వైభవ్**

ఇక ఐపీఎల్ తర్వాత ఈ ఇద్దరూ భారత్ అండర్-19 క్రికెట్




తరఫునా దుమ్మురేపారు. ఆయుశ్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా వైభవ్ యూత్ వన్డేల్లో విధ్వంసకర ఇన్నింగ్స్‌తో మెరిశాడు. ఇందులో ఓ ఫాస్టెస్ట్ సెంచరీ (52 బంతుల్లో) కూడా ఉండటం విశేషం.

**సెంచరీతో చెలరేగిన కెప్టెన్**

మరోవైపు.. ఇంగ్లండ్‌తో అనధికారిక టెస్టు సిరీస్‌లో ఆయుశ్ సెంచరీతో అలరించాడు. ఇలా ఈ ఇద్దరూ ఇంగ్లండ్ టూర్‌లోనూ సత్తా చాటి తమను తాము మరోసారి నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనా వైభవ్, ఆయుశ్‌ల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

**అతడే ముందుగా టీమిండియాలోకి వస్తాడు!**

శుభంకర్ మిశ్రాతో మాట్లాడుతున్న క్రమంలో.. 'వైభవ్- ఆయుశ్.. ఈ ఇద్దరిలో ఎవరు ముందుగా టీమిండియాలోకి వస్తారు?' అనే ప్రశ్న రైనాకు ఎదురైంది. ఇందుకు బదులిస్తూ.. "కచ్చితంగా వైభవ్ సూర్యవంశీనే. ఏమాత్రం భయం లేకుండా.. దూకుడుగా ఆడే అతడి శైలి భిన్నంగా ఉంటుంది. తొలుత ఐపీఎల్‌లో.. తర్వాత ఇంగ్లండ్‌లో యూత్ వన్డేలో అతడు శతకాలు బాదాడు. బిహారీలు ఇలాగే ఉంటారు. బిహార్ నుంచి వచ్చేవాళ్లు అందరికంటే ఓ అడుగు ముందే ఉంటారు. నిజానికి వైభవ్ రాకమునుపు సమస్తిపూర్ అనే గ్రామం ఎవరికీ తెలియదు. కానీ ఇప్పుడు ఆ గ్రామం నుంచి వచ్చిన వైభవ్ సత్తా ఏమిటో ప్రపంచం చూస్తోంది. ఇలాంటి ప్లేయర్లు శతాబ్దానికి ఒక్కరే ఉంటారు. రిషభ్ పంత్, వైభవ్ సూర్యవంశీ, రింకూ సింగ్.. పదిహేడేళ్ల ఆయుశ్ మాత్రే.. ఇలా ఎవరికి వారే ప్రత్యేకం. ఆయుశ్ కూడా తొలి మ్యాచ్ నుంచే ఆకట్టుకున్నాడు" అని సురేశ్ రైనా పేర్కొన్నాడు.

క్రీడా వాయిస్

## క్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడీ.. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పతకం ఖాయం !



న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్ లో భారత జోడికి పతకం ఖాయమైంది. ఇవాళ జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడి 21-12, 21-19 స్కోరుతో విజయం సాధించారు. మలేషియాకు చెందిన ఒలింపిక్ మెడలిస్టు జోడి ఆరన్ చియా, సోహ్ వూయి యిక్‌లపై గెలుపొందారు. సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇండియన్ జోడికి దాదాపు పతకం ఖాయమైనట్లే. పారిస్ ఒలింపిక్స్‌లో మలేషియా జోడి చేతిలో ఓడిన ఇండియన్ షట్లర్లు ఇవాళ ప్రతీకారం తీర్చుకున్నారు. కేవలం 43 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను ముగించారు. మ్యాచ్ గెలవడం అద్భుతంగా ఉన్నట్లు చిరాగ్ తెలిపాడు. మలేషియా ప్రత్యర్థులతో ఆడడం ఉత్సాహంగా ఉన్నట్లు చెప్పారు. చాలా సార్లు గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయితే ఇవాళ గెలవడం నిజంగా సంతోషంగా ఉన్నట్లు చిరాగ్ చెప్పాడు. 2022 ఈవెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు మరో పతకాన్ని గెలుచుకోనున్నారు. ఏషియన్ గేమ్స్ చాంపియన్స్‌గా నిలిచిన భారత జోడి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్లో 11వ సీట్ ప్లేయర్లు చెన్ బో యాంగ్, లియు యితో తలపడనున్నారు. సెమీస్‌లో ఆడుతున్నప్పుడు అండర్‌డాగ్స్ ఎవరూ ఉండరని చిరాగ్ అన్నాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు క్వార్టర్స్‌లో ఓడిన విషయం తెలిసిందే.

# చరిత్ర సృష్టించిన జమ్మూకశ్మీర్ బౌలర్
# 47 ఏళ్ల క్రితం నాటి కపిల్‌దేవ్ రికార్డు బ్రేక్

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ పేస్ బౌలర్ ఆకిబ్ నబీ దేశవాళీ క్రికెట్‌లో కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. నార్త్ జోన్ బౌలర్ దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసుకున్నాడు. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అతను ఈ రికార్డును నెలకొల్పాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో 28 ఏళ్ల బౌలర్ తన పేస్‌తో అదరగొట్టాడు. ఇన్నింగ్స్ 53వ ఓవర్‌లో వరుసగా విరాట్ సింగ్, మానిషి, ముక్తార్ హుసేన్ వికెట్లను తీసుకున్నాడు. ఆ తర్వాత ఓవర్‌లో తొలి బంతికే సూరజ్ సింధూ జైస్వాల్ వికెట్‌ను తీసుకున్నాడతను. దులీప్ ట్రోఫీ టోర్నీలో హ్యాట్రిక్ తీసిన బౌలర్లలో కపిల్ దేవ్ ఫస్ట్ ఉన్నారు. 1978లో నార్త్ జోన్ వర్సెస్ వెస్ట్ జోన్ మ్యాచ్‌లో కపిల్ హ్యాట్రిక్ తీశాడు. ఆ తర్వాత 2001లో వెస్ట్ జోన్ వర్సెస్ ఈస్ట్ జోన్ మ్యాచ్‌లో సాయి రాజ్ బహుతులే హ్యాట్రిక్ తీశాడు. తాజాగా జరుగుతున్న మ్యాచ్‌లో నబీ 10.1 ఓవర్లలో 28 రన్స్ ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. బౌలర్ నబీ 2020లో జమ్మూకశ్మీర్ తరపున అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది క్వార్టర్స్‌లో కర్నాటకపై మూడు వికెట్లు తీసుకున్నాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు తీయలేదు. ఆ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడి 24 వికెట్లు



తీసుకున్నాడు. 18.50 యావరేజ్‌తో రెండు సార్లు అయిదేసి వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత రెండేళ్ల పాటు అతను క్రికెట్ ఆడలేదు. మళ్లీ గత సీజన్‌లో రంజీ ట్రోఫీ మ్యాచుల్లో చెలరేగాడు. 9 మ్యాచుల్లో 13 సగటుతో అతను 49 వికెట్లు తీసుకున్నాడు.






## కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ క్రేజ్ మామూలుగా లేదుగా..!

# రక్తంతో నిండిపోయిన ‘భాగీ 4’ ట్రైలర్

బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీలో ‘భాగీ’ నుంచి వస్తోన్న మూడో సినిమా ‘భాగీ4’. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. ఇందులో టైగర్ ష్రాఫ్ హీరోగా నటిస్తున్నారు. హర్నాజ్ కౌర్ సంధూ, పంజాబీ బ్యూటీ సోనమ్ ప్రీత్ బజ్వా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సీక్వెల్స్ నుంచి మూడు చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు నాలుగో చిత్రం రానుంది. తెలుగులో భీమా చిత్రంతో దగ్గరైన దర్శకుడు ఎ. హర్ష ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబర్ 5న విడుదల కానున్న ఈ మూవీలో సంజయ్ దత్ కీలక పాత్రలో నటించారు. ‘భాగీ’ తొలి భాగంలో జంటగా నటించిన టైగర్, శ్రద్ధా ‘భాగీ 3’లో మళ్లీ కలిసి నటించారు. ‘భాగీ 2’లో హీరోయిన్‌గా నటించిన దిశా పటానీ కనిపించింది. అయితే, వీరిలో ఎవరూ భాగీ-4లో లేరు.



# హీరోగా లోకేశ్ కనగరాజ్ డెబ్యూ.. హీరోయిన్‌గా కూలీ భామ!

కూలీ సినిమాతో ప్రేక్షకుల్లో సూపర్ క్రేజ్ కొట్టేసింది కన్నడ భామ రచితా రామ్. ఈ చిత్రంలో రచితారామ్ నెగెటివ్ షేడ్స్ ఉన్నపాత్రలో ఇరగదీసి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. రచితారామ్ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని నటి అయినా.. ఈ భామకు టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చింది మాత్రం కూలీ సినిమానే అని చెప్పక తప్పదు. లోకేశ్ కనగరాజ్ కూలీకి ముందు.. తర్వాత అన్నట్టుగా రచితా రామ్ పాత్రను డిజైన్ చేశాడనంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పుడొక ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్న సినిమాలో రచితా రామ్‌నే హీరోయిన్‌గా తీసుకుంటున్నారట. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో లోకేశ్ కనగరాజ్ హీరోగా వినోదాన్ని అందించబోతుండగా..ఈ మూవీలో లోకేశ్ కనగరాజ్ రచితారామ్‌తో రొమాన్స్ చేయనున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్ అవుతోంది. ధనుష్‌తో కెప్టెన్ మిల్లర్, కీర్తిసురేశ్‌తో సాని కాయిధమ్ సినిమాలను డైరెక్ట్ చేశాడు అరుణ్ మథేశ్వరన్. లోకేశ్ కనగరాజ్‌తో తీయబోయే తాజా ప్రాజెక్ట్ త్వరలోనే షురూ కానుందని సమాచారం. తన డెబ్యూ సినిమా పూర్తయిన వెంటనే లోకేశ్ కనగరాజ్ కమల్ హాసన్, రజినీకాంత్ మల్టీ స్టారర్‌పై ఫోకస్ పెట్టనున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. డైరెక్టర్‌గా సూపర్ ఫాంలో ఉన్న లోకేశ్ కనగరాజ్ మరి హీరోగా ఎలాంటి బ్రేక్ అందుకుంటాడనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# ‘ఘాటీ’ సెన్సార్ పూర్తి.. సినిమాకు హైలైట్ ఇదేనట



అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం ఘాటీ.. భారీ అంచనాలతో సెప్టెంబర్ 5న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను మెప్పించేలా ఉంది. క్రైమ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రంలో అనుష్క నెవర్ బిఫోర్ అనేలా దుమ్మురేపింది అంటూ రెస్పాన్స్ వచ్చింది. పూర్తి వయొలెన్స్ చిత్రంగా క్రిష్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారని తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా సినిమాను నిర్మించాయి. ఘాటీ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్‌ను సెన్సార్ బోర్డ్ జారీ చేసింది. ఈ మూవీ 2గంటల 37నిమిషాల నిడివి ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఏడుకు పైగా భారీ యాక్షన్ సీన్స్ ఈ చిత్రంలో ఉన్నాయని సమాచారం. అందులో అనుష్క ఇరగదీసిందని చెప్పుకొస్తున్నారు. ఈ సినిమాకు ఇవే ప్రధాన బలం అంటూ సమాచారం. వాటిని థియేటర్స్‌లో చూసిన వారు తప్పకుండా ఎంజాయ్ చేస్తారని టాక్ వస్తుంది. గంజాయి సరఫరా చేసే పాత్రలో అనుష్క రస్టిక్ పర్ఫార్మెన్స్‌తో ఇరగదీసిందని చెప్పవచ్చు. ట్రైలర్‌లో వినిపించిన ఒక డైలాగ్ ‘సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటాదో చూద్దాగానీ’ సోషల్‌మీడియాలో భారీగా వైరల్ అయింది. సినిమా కూడా అంతే పవర్‌ఫుల్‌గా ఉండనుందని టాక్ వినిపిస్తోంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com